


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం

శ్రీ సత్యసాయి

మంగళవారం , 17 జూన్ 2025


పేజీలు 11


# రూ. 50 కోట్ల.. భో 'మేత' కథనంపై

# కదిలిన రెవెన్యూ యంత్రాంగం!

ఒకటి కాదు రెండు కాదు రూ. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములు కబ్జాకోరుల దెబ్బకు కనుమరుగవుతున్నాయని "మేజర్ న్యూస్" నిన్నటి రోజున అందరికీ తెలిసేలా భూ"మేతకు సంసిద్ధమా అంటూ ఒక కథనాన్ని ప్రచురించాము.

ఉమ్మడి అనంతపురం, మేజర్ న్యూస్




ఓడిసి మండల పరిధిలో విలువైన ప్రభుత్వ భూమిలో మండల రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

ఈ కథనంలో స్పష్టంగా భూ కాజేతలలో మాజీ మంత్రి పల్లె పేరు ప్రస్తావన చేస్తున్నారంటూ, విలువైన స్థలాలు కబ్జా చేస్తున్న వారిలో కొందరు కలం వీరులు కూడా ఉన్నారని, సంబంధిత తహసిల్దార్‌కు రాజకీయ ఒత్తిళ్లు, ప్రలోభాలతో భయభ్రాంతుల కు గురి చేస్తున్నారంటూ అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా "మేజర్ న్యూస్" కథనాన్ని ప్రచురించింది. ఈ కథనంపై జిల్లా కలెక్టర్ సీరియస్ కావడంతో సంబంధిత రెవెన్యూ అధికారులకు తక్షణం ప్రభుత్వ స్థలాలు కాపాడండి అంటూ ఆదేశాలు అందిన కారణంగానే సంబంధిత ఓడిసి తహసిల్దార్ ఆగమేగాలపై అత్యంత విలువైన ఓ స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయ డం నిజంగా హర్షించదగ్గ విషయం. ఆ ఎకరాల స్థలంతో పాటు ఎం కొత్తపల్లి సర్వేనెంబర్ 213, 219, 216, 380, 232. నాంపల్లి సర్వే నంబర్ 785 (1) ఇనగలూరు సర్వేనెంబర్ 666 లలో అత్యంత విలువైన ప్రభుత్వ స్థలాలు ఉన్నాయి. వీటన్నింటి నీ ఉద్దేశించుకుని ప్రజాప్రయోజనార్థం ఉపయోగపడ ేలా అధికారులు చొరవ చూపుతారనే సదుద్దేశంతో "మేజర్ న్యూస్" కథనాన్ని ప్రచురించింది. అందుకు రెవెన్యూ అధికారుల నుండి కలెక్టర్ ఆదేశాల మేరకు స్పందన లభించడంపై సర్వత్ర అభినం దనలు వ్యక్తం అవుతున్నాయి.




- హుటాహుటిన ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు
- కాపాడుతామంటూ "మేజర్ న్యూస్"కు తహసిల్దార్ హామీ
- నేడు రేపో ఆ సర్వే నెంబర్లలో కూడా హెచ్చరిక బోర్డులు

## ఇదే విషయంపై ఓడిసి తహసిల్దార్‌ను వివరణ కోరగా...

**ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేదు.. ప్రభుత్వ స్థలాలు కాపాడడం తమ బాధ్యత**

**– ఓడిసి తహసిల్దార్ ...**



అనంత చారి
ఎమ్మార్వో ఓబుల్ దేవరాయ చెరువు

ఓడిసి మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ స్థలాలను కాపాడి వాటన్నింటినీ ప్రజాప్రయోజనార్థం ఉపయోగపడేలా చూస్తామని, ప్రభుత్వ భూములు కాపాడడంలో ఎలాంటి రాజకీయ వత్తిళ్లకు తలోగ్గేది లేదని, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారుల సహకారంతో మండల పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ స్థలాలను కాపాడుతామని ఈ సందర్భంగా **"మేజర్ న్యూస్"** కు తహసిల్దార్ వివరణ ఇచ్చారు.



## పిజిఆర్ఎస్‌కు వచ్చే ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి జిల్లా ఎస్పీజగదీష్

**ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లకు పరిష్కారం చూపండి : జిల్లా ఎస్పీ**

**పిజిఆర్ఎస్ కార్యక్రమానికి 97 పిటీషన్లు**

అనంతపురం మేజర్ న్యూస్ క్రైమ్ : జిల్లా ఎస్పీ .జగదీష్ ఈరోజు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) " కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండీ 97 పిటీషన్లు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి పరిష్కారం చూపారు. కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ–ఆస్థి వివాదాలు, రస్తా తగాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో లిజూమ్ కాన్ఫరెన్స్ ద్వారాలి మాట్లాడారు. ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని... వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు

మిగతా 3లో

ఇది జగనన్న కాలనీలో ఖాళీ స్థలాలు హాం"ఫట్ వ్యవహారం..


ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట మరిచిన సునీతమ్మ

ఎక్కడికక్కడ అమ్మేస్తూ సొమ్ము చేసుకున్న కబ్జాదారులు

కూటమి పాలకుల మౌనంపై లబ్ధిదారుల తీవ్ర ఆవేదన..

# గుట్టుగా అమ్మేస్తాం!!






జగనన్న కాలనీ లేఅవుట్ ఫైల్ ఫోటో

రాప్తాడు మేజర్ న్యూస్:

ప్రభుత్వం మారింది. వైకాపాపై కూటమి ప్రభుత్వం విజయ డంకా మోగించింది. ప్రభుత్వాలు మారిన స్థానిక ప్రజాప్రతినిధులు మారిపోయిన ఆయా నియోజకవర్గాలపై పట్టున్న ప్రజా ప్రతినిధులే మళ్ళీ అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వంలోని కబ్జాకోరుల ఆగడాలు మాత్రం ఆగడం లేదు.

03

వెల్డన్ యశ్వంత్..

ఈవెంట్ నిర్వహణలో మేటైన రికార్డ్

జెసి కుటుంబంతో ప్రత్యేక అనుబంధం.. వారి ప్రోత్సాహం మరవలేనిది..

04

బ్రోకర్ల కబంధహస్తాల్లో జిల్లా ఆర్టిఓ కార్యాలయం...

ప్రతి పనికి ఓ రేటుతో మధ్యవర్తిత్వం...

నిబంధనలు మీరి మరి చక్కబెడుతున్న పనులు...

అన్నీ తెలిసిన ఏమీ తెలియనట్టు డిటిసి వీర్రాజు మౌనం ఎందుకు..?

04




## తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన శేషారెడ్డి



శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల మండల నూతన తహశీల్దార్ గా శేషారెడ్డి తన బాధ్యతలను స్వీకరించారు. పుట్లూరు మండల తహశీల్దార్ గా పనిచేస్తూ ఆయన శింగనమలకు బదిలీపై రావడం జరిగింది. శింగనమల మండల నూతన తహశీల్దార్ బాధ్యతలు స్వీకరించిన ఆయన కు మండల రెవెన్యూ సిబ్బంది ఫ్లవర్ బొకే అందించి ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా తహశీల్దార్ శేషారెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలకు,రైతులకు నిత్యం అందుబాటులో వుండటంతో పాటు సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహశీల్దార్ గా సూర్యనారాయణ



గుత్తి, మేజర్ న్యూస్ : గుత్తి మండలం రెగ్యులర్ డిప్యూటీ తహశీల్దార్ గా సూర్యనారాయణ సోమ వారం బాధ్యత లు తీసుకున్నారు. ఇక్కడ డిప్యూటీ తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న వి చ్ లలిత అనంతపురం హెచ్ఎల్‌సి స్పెషల్ డిప్యూటీ తహశీ ల్దార్ గా బదిలీ కావడంతో యాడికి మండలం సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ విధులు నిర్వహిస్తున్న సూర్యనారా యణ జిల్లా ఉన్నతాధికారులు అదేశాల మేరకు గుత్తి డిటిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు సహకారంతో ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## నేడు ఆమిద్యాల, మోపిడి గ్రామాల్లో పొలం పిలుస్తోంది

### మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యవసాయ శాఖ రైతాంగాన్ని ఆదుకునే దిశగా కృషి చేస్తుందని, తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడి సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన కార్యాచరణ సిద్ధం చేస్తోందని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు తెలిపారు. సోమవారం ఏఓ రామకృష్ణుడు విలేకరుల తో మాట్లాడారు. మండలంలోని ఆమిద్యాల, మోపిడి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఖరీఫ్లో పంటల సాగు, విత్తనాలు, ఎరువుల నాణ్యత పట్ల రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం అమలు ఖరారైందని, అర్హులైన రైతు కుటుంబాల జాబితా ప్రకటించినందున, వేలిముద్రలు తీసుకోవడంపై లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తామని వెల్లడించారు. ఆమిద్యాల, మోపిడి గ్రామాల రైతులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని సద్వినియోగం చేసు కోవాలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు పిలుపునిచ్చారు.

## క్రికెట్ ట్రోఫీ, లక్ష రూపాయలు... కనేకల్ ఆర్డిటి జట్టుదే



కనేకల్లు, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ క్రికెట్ ట్రోఫీ కేపీఎల్ టు రాయదుర్గం నియోజకవర్గం విన్నర్ కనేకల్లు ఆర్డిటి జట్టు గెలుపొంది కప్పునందుకుని లక్ష రూపాయలు నగదు బహుమతి సాధించారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు తనయుడు కాలువ భరత్ ఆధ్వర్యంలో నిర్వహించే ఎన్టీఆర్ ట్రోఫీ కేపీఎల్ –2 క్రికెట్ ఫైనల్ రాయదుర్గం కాలేజ్ గ్రౌండ్ లో సోమవారం కాలువ ఎమ్మెల్యే శ్రీనివాసులు తనయుడు కాలువ భరత్ లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న రాయదుర్గం జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 9 వికెట్ల కోల్పోయి 101 పరుగులు సాధించారు. కనేకల్ కు చెందిన ఆర్డిటి టీం జట్టు 13.2 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 102 పరుగులు చేసి విజయం సాధించారు. ఈ మ్యాచ్ ను తిలకించడానికి ఆర్డిటి మంచ ఫెరర్ పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆటను తిలకించారు. గెలుపొందిన కనేకల్లు ఆర్డిటి జట్టుకు ట్రోఫీతో పాటు లక్ష రూపాయలు నగదు బహుమతిని అందించారు. ఈ కార్యక్రమంలో కనేకల్ కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప, చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్, రాయదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ బాషా, కనేకల్ మాజీ కన్వీనర్ సుదర్శన్, సద్దుల శేఖర్ తదితరులు గెలుపొందిన కనేకల్ ఆర్డిటి జట్టును అభినందించారు.

## ఎన్నికల హామీలు అమలు కావడం లేదు

### కూటమి పాలన వైఫల్యాలు ఎండగట్టాలి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం సక్రమంగా అమలు చేయడం లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఎర్రి స్వామి రెడ్డి, పట్టణ కన్వీనర్ ఈడిగ ప్రసాద్, నాయకులు పార్టీ జిల్లా కార్యదర్శి ఎం. అశోక్ కుమార్, మూలగిరిపల్లి ఓబన్న, బసవరాజు ఆరోపించారు. సోమవారం పట్టణంలోని వైకాపా కార్యాలయంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచురించిన జగన్ అంటే నమ్మకం, చంద్రబాబు అంటే మోసం పుస్తకాలను వైకాపా నాయకులు ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయింది అని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారని ప్రజలు అడుగుతున్నట్లు గుర్తు చేశారు. మహిళలకు ఉచిత సిలిండర్లు, ఉచిత బస్సు, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు కాకపోవడంతో కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత కనిపిస్తోందని తెలిపారు. బడికి వెళ్లే పిల్లలందరికీ తల్లికి వందనం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. గత వైకాపా ప్రభుత్వం వైయస్సార్ విద్యా దీవెన, రైతు భరోసా, వసతి దీవెన వంటి పథకాలను నిర్విఘ్నంగా అమలు చేసినట్లు చెప్పారు. వైకాపా పోరాటంతోనే తల్లికి వందనం పథకాన్ని ఎంతో ఆత్రుతగా అమలు చేసినట్లు విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు 50 ఏళ్లకే పింఛన్ అమలు కాలేదని, ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెల రూ. 1500లు ఇస్తామన్న హామీ ఎక్కడని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో దోపిడీ, అరాచక పాలన సాగిస్తున్నట్లు మండిపడ్డారు. ఇసుక, మట్టి దోపిడీ కొనసాగుతోందని, బెల్టు షాపులు నిర్వ హణ గ్రామాల్లో విచ్చలవిడిగా ఏర్పడడంతో మద్యం ఏరులై పారుతోందని అన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పేరుతో పోలీసు పాలన కొనసాగుతోందని, వైకాపా మంత్రులు, శాసనసభ్యులు, నాయకులపై అక్రమ కేసులు బనాయించి విచారణ పేరుతో వారిని చిత్రహింసలకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు వారి బెదిరింపులకు భయపడవద్దని, కూటమి ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రి స్వామి, మాజీ జెడ్పిటిసి సింగాడి తిప్పయ్య, నాయకులు జోగి వెంకటేశులు, కొడికి గోవిందు, వార్డు సభ్యులు సర్మస్, వడ్డే ఆంజనేయులు, భీమా, సోమశేఖర్, కమ్మటి రామాంజనేయులు, జయ రాములు, పార్టీ మైనార్టీ నాయకులు ఆసిఫ్, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

## హెస గుడ్డంలో విద్యార్థులకు పుస్తకాలు అందజేసిన మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంతు రెడ్డి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: మండలం లోని హె స గుడ్డం ప్రాథమికోన్నత పాఠశాలలో సోమ వారం విద్యార్థులకు పుస్తకాలను రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంత్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. అనంతరం హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం పథకంతో పేద విద్యార్థులకు చేయూతను అందించిందని హర్షం వ్యక్తం చేశారు. పేద విద్యార్థులకు ఏ సహాయ సహకారాలు అందించావలన్న తన వంతు సహకారాలు అందించే దుకు విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని విద్యార్థులకు భరోసా కల్పించారు. అనంతరం మార్కెట్ యార్డ్ చైర్మన్ ను పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ రాజు, తెదేపా నాయకులు వన్నూరుప్ప, చంద్ర, గాదిలింగప్ప, చిక్కన్నయ్య, బసవ, పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



రాయదుర్గం, మేజర్ న్యూస్: మండలంలోని రాయంపల్లి గ్రామంలో లక్ష్మిస్వామి (45) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని జుంజురాంపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీస్వామి 20 సంవత్సరాల క్రితం రాయంపల్లి గ్రామానికి చెందిన కామాక్షిని వివాహం చేసుకున్నాడు. ముగ్గురు పిల్లలు అయ్యేంత వరకు సంసారం సాఫీగా జరిగింది. భార్య పిల్లలను పట్టించుకోకుండా భర్త సంచారజీవిగా మారి, ఏ గ్రామానికి వెళితే అక్కడ కూలీ పని చేయడం, వచ్చిన డబ్బుతో జల్సాలు చేయడం పరిపాటిగా మారింది. దీంతో భార్య కామాక్షి ముగ్గురు పిల్లలతో 15 ఏళ్ల క్రితం పుట్టినిల్లయిన రాయంపల్లికి చేరింది. ముగ్గురు పిల్లల్లో ఒక కుమారుడు, కూతురుకు వివాహం చేసింది. చిన్న కుమారుడు జేసీబీ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో లక్ష్మిస్వామి జుంజురాంపల్లిలో తనకున్న ఒక ఎకర భూమిని అమ్మి జల్సా చేస్తూ, 3 నెలల క్రితం భార్య దగ్గరకు చేరాడు. అయినా భార్యాభర్తలు ఎడమొహం, పెడమొహంగానే ఉన్నారు. మూడు రోజుల క్రితం భార్య బంధువుల ఊరికి వెళ్లింది. ఇంతలో ఏమైందో గాని గ్రామ పరిసరాల్లో ఉన్న రాయదుర్గం ఎర్రస్వామి తోటలోకి సోమవారం వెళ్లి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## నిత్య యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### జిల్లా జైల్ సూపరింటెండెంట్ రహమాన్

### అట్టహాసంగా జిల్లా జైల్ ప్రాంగణంలో యోగాంధ్ర కార్యక్రమం



సింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్ : నిత్యం యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుం దని జిల్లా జైలు సూపరింటెం డెంట్ రహమాన్ తన అభిప్రా యం వ్యక్తం చేశారు. సోమవారం అనంతపురం జిల్లా జైల్ ప్రాంగణం, రెడ్డిపల్లిలో అంతర్జా తీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జైల్ సూపరింటెండెంట్ రహమాన్ మాట్లాడుతూ ప్రజలందరి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని యోగా కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టడం జరిగిందని, జిల్లా జైల్ లో ఉన్నవారు అందరు కూడా తమ ఆరోగ్యం కోసం యోగా చేసుకొని శారీరక, మానసిక ఆరోగ్యం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డియంహె చ్ఓ, యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి డా ఈబి దేవి, జైల్ అధికారులు వసంతకుమార్, నాగరాజ్, హరీష్, చంద్రమోహన్, రవికుమార్, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా లాల్యా నాయక్, డెమో త్యాగరాజ్, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, వివేకానంద యోగ కేంద్రము యోగా గురువు రాజశేఖర్ రెడ్డి, ఈస్కా ఫౌండేషన్ ఆదిత్య, వారి సిబ్బంది, పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతు జైల్ అధికారులు, సిబ్బంది, ఖైదీలు అందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకరమన్నారు. జిల్లాలో యోగా కార్యక్రమము విజయవంతంగా జరగడానికి మార్గదర్శనం చేస్తున్న జిల్లా కలెక్టర్ డా వినోద్ కుమార్ వి.ఐఏఎస్ కి, జైల్ లో యోగ జరగడానికి సహకరించిన సూపరింటెండెంట్ కు ధన్యవాదాలు తెలిపారు.



## "జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం"

### పుస్తకం ఆవిష్కరించిన వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణం వైవిఆర్ క్యాంపు కార్యాలయం నందు గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచురించిన "జగన్ అంటే నమ్మకం – చంద్రబాబు అంటే మోసం" పుస్తకాన్ని ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వైసీపీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైయస్ఆర్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా చంద్రబాబు చేస్తున్న మోసాలు, అరాచకాలను వివరిస్తూ పుస్తకాన్ని ఆవిష్కరించారు. వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు మేనిఫెస్టోను పక్కాగా అమలు చేశాం. మధ్యవర్తులు, అవినీతికి ఆస్కారం ఇవ్వకుండా ఐదేళ్లలో ఏకంగా రూ. 2.81లక్షల కోట్లు లబ్ధి చేకూర్చాం. చంద్రబాబు గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఎలాగైతే ప్రజలను మోసం చేశారో, ఇప్పుడు కూడా అలాగే మోసం చేస్తూనే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుట్టుగా అమ్మేస్తాం!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎక్కడ విలువైన ప్రభుత్వ భూములు ఉన్నా మాటేసి గుట్టుగా అమ్మేస్తున్నారు. ఉదాహరణకు మచ్చుకు ఒకటి తీసుకుంటే రాప్తాడు నియోజకవర్గం రాప్తాడు గ్రామ పొలం సర్వే నెంబర్లు 245 /43 లో గత వైకాపా ప్రభుత్వం 631 ప్లాట్లను పేదలకు మంజూరు చేసింది. ఇదే లేఅవుట్లో ప్రభుత్వ అవసరాల కోసం అక్కడక్కడ ఖాళీ స్థలాలను వదిలేశారు. కానీ అప్పటి వైకాపా నేతలు ఆ ప్రభుత్వ అవసరాల కోసం వదిలేసిన స్థలాల పై కన్నేసి ఎక్కడికక్కడ అమ్ముకుంటూ వస్తున్నారు. 2024 గడిచిన ఎన్నికల ప్రచారంలో స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ జగనన్న కాలనీలో జరిగిన అవకతవకలను వెలికి తీసి అక్రమంగా అమ్ముకున్న స్థలాలను స్వాధీనం చేసుకుంటామని అన్నారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికీ ఏడాది గడుస్తున్నా జగనన్న కాలనీలో జరిగిన అవకతవకలపై, ప్రజా అవసరాల కోసం వదిలేసిన లేఅవుట్ మిగులు స్థలాలు అమ్మకాలపై స్థానిక ప్రజా ప్రతినిధిరాలు సునీతమ్మ నోరు మెదపకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే ఇదే కోవలో స్థానిక తెదేపా నేతలు ఈ వ్యవహారంలో చేతులు తడిపారని విమర్శలు వస్తున్నాయి .ఇదే విషయంపై ఆ ప్రాంతంలో ప్రస్తుతం చర్చ నడుస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు కబ్జా కోరులు అమ్మేసిన ఆ స్థలాలను కాపాడుతుందా, లేక షరా మామూలే అన్నట్లుగా వదిలేస్తుందా అన్నదే ప్రస్తుతం పెద్ద చర్చనీయాంశంగా మారింది.

## సామూహిక అక్షరాభ్యాసం



**అనంతపురం, మేజర్ న్యూస్ :** పాతూరు లోని బర్మప్ప వీధి లోని 12 వ డివిజన్ పరిధిలో అంగన్వాడి కేంద్రం నందు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందుకు ముఖ్య అతిథులుగా సిడిపిఓ అనురాధ 12వ డివిజన్ కార్పొరేటర్ బాబా ఫక్రుద్దీన్ సూపర్వైజర్ విజయలక్ష్మి సరస్వతి దేవికి పూజ నిర్వహించి మూడు సంవత్సరాల పిల్లల చేత ఓమ్ని రుద్దించడం జరిగింది అంగన్వాడి విద్య ఆటపాటల విద్య అని మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని విద్యతో పట్టు అనుబంధక పోషక ఆహారాన్ని అందిస్తున్నామని తెలియజేశారు కార్పొరేటర్ బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ ఈ అక్షరాభ్యాసాన్ని ప్రతి ఒక్కరూ పండగలాగా జరుపుకోవాలని పిల్లలకు మంచిగా సరస్వతి దేవి దీవెనలు ఉండాలని ప్రార్థిస్తూ ఓంకారాన్ని పిల్లల చేత రుద్దించడం జరిగింది పిల్లల తల్లిదండ్రులు చాలా ఆనందంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఇలా అందరి సమక్షంలో అక్షరాభ్యాస నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని కార్పొరేటర్ బావ ఫక్రుద్దీన్ హర్షం వ్యక్తం చేశారు.

## నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో తమ వంతు కృషి చేస్తామని డిపో అధ్యక్షులు సి ఓబులేసు, డిపో కార్యదర్శి ఎం నారాయణస్వామి తెలిపారు. సోమవారం ఉరవకొండ ఆర్టీసీ డిపో ఆవరణంలో డిపో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అసోసియేషన్ జిల్లా కార్యదర్శి టి ప్రతాప్ నారాయణ ఆధ్వర్యంలో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఉరవకొండ డిపో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిపో అధ్యక్షులుగా సి ఓబులేసు, కార్యదర్శిగా ఎం నారాయణస్వామి, కోశాధికారిగా కె గోవిందప్ప ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్. ఎర్రి స్వామి, జోనల్ సంయుక్త కార్యదర్శి డివిఎన్ రెడ్డి, జిల్లా చైర్మన్ వి. సూరిబాబు, జిల్లా కమిటీ సభ్యులు కే. యం కుమార్, సి. బాలకృష్ణ, స్థానిక డిపో సీనియర్ నాయకులు, మహిళా ఉద్యోగులు, గ్యారేజ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసిల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన మధుసూదన్ రావు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో డిప్యూటీ తహసిల్దార్ గా మధుసూదన్ రావు సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో అనంత పురం డిఎస్ఓ కార్యాలయంలో పనిచేస్తూ బదిలీపై బెలుగుప్ప తహసిల్దార్ వచ్చినట్లు తెలిపారు. డిప్యూటీ తహసిల్దార్ గా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల తీరుస్తానని తెలిపారు. పదవి బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ తహసిల్దార్ కు కార్యాలయం సిబ్బంది స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పి.జి.ఆర్.ఎస్.కు వచ్చే ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

▸▸ మొదటి పేజీ తరువాయి

అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. సదరు పిటీషన్లపై తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు పోలీసు కార్యాలయానికి పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు మహిళా విభాగం డీఎస్పీ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## నక్కలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామం లో ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణంలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు సోమవారం సర్పంచ్, కమిటీ చైర్మన్, టిడిపి నాయకులు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ రామిరెడ్డి, కమిటీ చైర్మన్ శేఖర్, టిడిపి నాయకులు గోవింద్ రెడ్డి, అర్జున్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు పాఠశాల ప్రారంభంలోనే పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిందని విద్యార్థుల శ్రద్ధగా ఇష్టంతో చదివి మంచి మార్కులు తేవాలని విద్యార్థులకు సూచించారు. మీ తల్లిదండ్రులు ఎంత కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని, విద్యార్థులుగా మీరు శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జయరాములు ఉపాధ్యాయులు ఓబుళపతి, లక్ష్మీదేవి, ఈరమ్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం చారిత్రాత్మక నిర్ణయం



చంద్రబాబు చిత్రపటానికి పాలతో అభిషేకం

**కూడేరు మేజర్ న్యూస్:** తల్లికి వందనం చారిత్రాత్మక నిర్ణయం అని అరవకూరు తెదేప నాయకులు సోమవారం తెలిపారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం కింద 15000 ఇవ్వడం తో రాష్ట్రంలోని విద్యార్థుల తల్లిదండ్రుల ఆనందాలకు హద్దులు లేకుండా పోయింది. అరవకూరు గ్రామంలోనే 300 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరడంతో తెదేప నాయకులతో కలిసి తల్లిదండ్రులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ . రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారి చిత్ర పటాలు కు పాలాభిషేకం చేయడం జరిగింది అనంతరం కేక్ కట్ చేసి స్కూలు పిల్లలు కు ఇవ్వడం జరిగింది.. ఈకార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు బండి శ్రీరాములు. మాజీ అధ్యక్షుడు నాగన్న.టీడీపీ మండల నాయకులు పుట్టా. నరేష్. అరవకూరు గ్రామ టీడీపీ నాయకులు బొగ్గు నారాయణ.బండిఅంజి. కురుబ శ్రీనివాసులు. బంది సంగన్న. బట్టి సంగప్ప.పూజారి సుబ్బారాయుడు ఫిల్డ్ అసిస్టెంట్ వెంకటేష్.స్కూల్ చైర్మన్ పెద్దన్న. ఆయకట్టు సబ్యులు శేఖర్. యల్లప్ప.కనగానిపల్లి శ్రీనివాసులు. రాము. కురుబ సూరి.పెద్ద అక్కులన్న. కురుగుంట మలరాయుడు. కురుబ యల్లప్ప.కనగనపల్లి మారెక్క.బొగ్గు శ్రీకాంత.దుబ్బల మూర్తి. సిద్ధప్ప.కురుగుంట రామంజి. కురుబ మారెన్న. ఈశ్వరయ్య.వీరి తోపాటు పలువురు పాల్గొన్నారు.

## తల్లికి వందనం కార్యక్రమం సద్వినియోగం చేసుకోండి.. ఎంపీడీఓ భాస్కర్



**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండల వ్యాప్తంగా 5371 మంది విద్యార్థులకు 13వేల చొప్పున తల్లికి వందనం ప్రభుత్వం అందించిందని అందులో భాగంగా మండలంలోని విద్యార్థులకు 6 కోట్ల 98 లక్షల 23 వేల రూపాయలు ప్రభుత్వం అందించడం జరిగిందని ఎంపీడీఓ భాస్కర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంకా ఎవరైనా అర్హత ఉండి తల్లికి వందనం రాకపోతే వారి సచివాలయాలలో పంచాయతీ సెక్రెటరీ లేదా వెల్ఫేర్ అసిస్టెంట్లకు అర్జీల రూపంలో అందిస్తే జూలై 5వ తారీఖున మరోసారి ప్రభుత్వం తల్లికి వందనం పథకం అందించనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ య.ఆదినారాయణ, ఏఓ నాగభూషణరెడ్డి, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సోమలాపురంలో సబ్సిడీ వేరుశనగ విత్తనాలను రైతులకు అందించిన తెదేపా నాయకులు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ వేరుశనగ విత్తనాలను సోమవారం మండలంలోని సోమలాపురం ఆర్బికె కేంద్రంలో రైతులకు తెదేపా నాయకుల అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యుడు మొండి మల్లికార్జున, నాయకులు శంకర్, భీమ్లింగ, అంగడి రాజశేఖర్, ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలను అందించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని నాయకులు కోరారు.

## శింగనమలలో ఆడుదాం ఆంధ్రా పై విజిలెన్స్ విచారణ



**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్రా పై విజిలెన్స్ విచారణ చేపట్టారు. ఎంపీడీఓ భాస్కర్ ఆధ్వర్యంలో విజిలెన్స్ డీఎస్పీ నాగభూషణ పంచాయితీ సెక్రటరీలతో గత ప్రభుత్వం చేపట్టిన 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమం విచారణ చేపట్టారు.గత ప్రభుత్వంలో క్రీడా వస్తువుల గురించి విచారణ చేపట్టారు.వందనం పథకం అందించనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆదినారాయణ, ఏఓ నాగభూషణరెడ్డి, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం



**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక పండమేటి రాయుడు ఆలయ సమీపంలో ఎమ్మెల్యే పరిటాల సునీత అధ్యక్షతన యోగా కార్యక్రమం మంగళవారం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో విజయ లక్ష్మి సోమవారం తెలిపారు . ఉదయం ఆరు గంటలకి యోగ కార్యక్ర మం మొదలవుతుందని అన్ని శాఖల మండల అధికారులు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.

# వెల్డన్ యశ్వంత్..

## యువ పారిశ్రామికవేత్త అవార్డు అందుకున్న పెమ్మసాని

**ఈవెంట్ నిర్వహణలో మేటైన రికార్డ్**


**యశ్వంత్ ను అభినందించిన పలువురు సినీ రాజకీయ ప్రముఖులు**

**జెసి కుటుంబంతో ప్రత్యేక అనుబంధం.. వారి ప్రోత్సాహం మరవలేనిది..**

యశ్వంత్ పెమ్మసాని... ఈవెంట్ రంగంలో చిన్న వయసులోనే ప్రవేశించి అత్యద్భుత సక్సెస్ ట్రాక్ రికార్డుతో విజయవంతమైన పారిశ్రామికవేత్తగా ఎదిగాడు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఈవెంట్ బ్రాంచ్ లను స్థాపించి ఈవెంట్స్ ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేశాడు. ఎందరో సెలబ్రిటీలు సినీ రాజకీయ పారిశ్రామిక ప్రముఖుల పిల్లలు శుభకార్యాలను అంగరంగ వైభవంగా నిర్వహించి వారి ప్రశంసలను అందుకున్నాడు. చిన్న వయసులోనే ఎంతో క్లిష్టమైన ఈవెంట్ రంగంలో అత్యద్భుత ఫలితాలు సాధిస్తున్న యశ్వంత్ పెమ్మసాని కృషికి తగ్గ ఫలితం లభించింది. ఓక్ వుడ్ బిజినెస్ అవార్డ్స్ 2025 యువ పారిశ్రామిక వేత్త అవార్డు ఆయనను వరించింది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు ఆకాష్ జైపూర్యా, సునీల్ బన్సాల్ చేతుల మీదుగా ఈ అవార్డు అద్దుకోవడం అనంత వాసులకు గర్వకారణం అంటూ పలువురు యువ పారిశ్రామికవేత్తలు పేర్కొనడం విశేషం.

### ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ ఈసీ సభ్యునిగా యశ్వంత్ నియామకం..

ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ ఈసీ సభ్యులుగా యశ్వంత్ పెమ్మసాని నియమితులయ్యారు. డెకరేషన్, క్యాటరింగ్, సౌండ్ అండ్ లైటింగ్, కార్పొరేట్, సప్లయర్, ఫంక్షన్ హాల్స్ తదితర అన్ని సంస్థలను తనదైన శైలిలో ఏపీ సీఐ ద్వారా ముందుకు తీసుకెళ్తామని, ఈవెంట్ ఇండస్ట్రీకి రాష్ట్రంలో గుర్తింపు తీసుకొస్తానని యశ్వంత్ వ్యాఖ్యానించారు.



ఏపీసిఐ నూతన అధ్యక్షుడు గుప్తాతో యశ్వంత్ నాయుడు

### ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచింది..

యువ పారిశ్రామికవేత్తగా గుర్తింపు ఇస్తూ తీసుకున్న ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని యశ్వంత్ పెమ్మసాని అన్నారు. తనపై ఎంతో విశ్వాసంతో వారి ఇంట శుభకార్యాలను తనకు అప్పగించి ప్రోత్సహించిన వారందరికీ ఈ అవార్డు అంకితం చేస్తున్నట్లు యశ్వంత్ అన్నారు.




### జెసి కుటుంబ ప్రోత్సాహం మరవలేనిది.. యశ్వంత్..

2013 వ సంవత్సరంలో విజయ్ కుమార్ ఇంట జరిగిన ఒక వేడుకకు హాజరైన జెసి ప్రభాకర్ రెడ్డి నన్ను చూసి ఇలాంటి వాళ్లను మనం ప్రోత్సహించాలంటూ వారికి చెందిన అతి పెద్ద ఈవెంట్లను నాకు ఇచ్చి అన్ని విధాల ప్రోత్సహించారు. ఇలాంటి నాయకులు మన జిల్లాలో ఉండడంవల్ల ఎంతోమంది యువ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు. ఈవెంట్ రంగంలో యువత రాణించాలన్న ఉద్దేశంతో 2025 జూలై మాసం నుండి ఈవెంట్ మేనేజర్ కోర్స్ ప్రారంభించనున్నట్లు యశ్వంత్ తెలిపారు.

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి**

---




**బ్రోకర్ల కబంధహస్తాల్లో జిల్లా ఆర్టీఓ కార్యాలయం...**

# ప్రతి పనికి ఓ రేటుతో మధ్యవర్తిత్వం..

## నిబంధనలు మీరి మరి చక్కబెడుతున్న పనులు...

**అన్నీ తెలిసిన ఏమీ తెలియనట్టు డిటిసి వీర్రాజు మౌనం ఎందుకు..?**

అనంతపురం టౌన్ మేజర్ న్యూస్

జిల్లా రవాణా శాఖ కార్యాలయం బ్రోకర్ల కబంధహస్తాల్లో చిక్కుకొని విలవిల్లాడుతోంది. లిఔను..!!లి ఈ కార్యాలయం చుట్టూ మధ్యవర్తుల ముసుగులో బ్రోకర్లు పాగా వేసి ఉన్నారు. అసలు రవాణా శాఖ కార్యాలయం సమీపంలో ఎలాంటి మధ్యవర్తులు ఉండేందుకు ఆస్కారం లేదు. అయితే అనంతపురం రవాణా శాఖ కార్యాలయం మాత్రం ఇందుకు మినహాయింపు అన్నట్టుగా మారింది. కార్యాలయం చుట్టూ బ్రోకర్లే కాపు కాసి ఉండడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు నేరుగా అధికారులను కలిసే అవకాశం లేకుండా పోయింది. ఒకవేళ కలిసినా.. వారి పని మాత్రం జరగదు. ఏదో ఒక కొర్రి పెడుతూనే పనులు మాత్రం వాయిదా వేస్తూ వస్తున్నారు. అయ్యా ఇదేమిటని అడిగితే సమాధానం చెప్పే నాథుడు ఉండడు. అదే మధ్యవర్తి ద్వారా వెళ్తే వారి పని గంటల వ్యవధిలోనే పూర్తి అయిపోతుంది. ప్రతి పనికి ఓ రేటుతో మధ్యవర్తిత్వం నెర్పుతున్న బ్రోకర్లు కాసుల పంట పండిస్తున్నారు. జిల్లా రవాణా శాఖలో వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల జేబులకు చిల్లులు వేస్తూ అధికారులకు వాటాలు ఇస్తూ లంచాలు మరిగారు. కొన్ని సందర్భాల్లో నిబంధనలు మీరి మరి పనులు చక్కబెడుతుండడం గమనార్హం. ప్రతి పనికి ఓ రేటు ఇక్కడ అధికారుల ది అదే రూట్ అన్న చందంగా ఆర్టీవో కార్యాలయంలో అవినీతి 30 ట్రాన్ఫర్లు, 60 లైసెన్సులుగా విరాజిల్లుతోంది.

### అన్నీ తెలిసిన ఏమీ తెలియనట్టు డిటిసి వీర్రాజు మౌనం ఎందుకో..?

రవాణా శాఖ ఎంతో కీలకమైనది. ఇక్కడ అవినీతికి తావు ఉండకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం పలు నియమ నిబంధనలు అమలు చేస్తుంది. అందులో ప్రధానమైనది బ్రోకర్లు ఎట్టి పరిస్థితుల్లో కార్యాలయం లోపలికి రాకూడదు. అయితే ఇక్కడ మాత్రం అది జరగడం లేదు. యదేచ్ఛగా బ్రోకర్లు నేరుగా అధికారుల చాంబర్ల లోపలికి ప్రవేశిస్తున్నారు. ఇవేవీ డిటిసి వీర్రాజుకు తెలియదా అంటే అంతకు మించిన పొరపాటు మరొకటి ఉండదేమో..! కార్యాలయం ప్రాంగణమంతా సిసి కెమెరాల పర్యవేక్షణలో ఉంది. ఎక్కడ ఏం జరుగుతుందో ఇట్టే తెలిసిపోతుంది. మరి డిటిసి వీర్రాజు ఎందుకు మౌనంగా ఉన్నారు.?

---

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

## : డీఎస్పీ వెంకటేశ్వర్లు

### ఇసుక రీచ్ దారులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి




**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలో ఎవరైనా ఎక్కడి నుంచైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని అనంతపురం రూరల్ డిఎస్పి వెంకటేశ్వర్లు తెలియజేశారు. శింగనమల మండలంలో ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకుని ఇసుక రీచ్ లు ఏర్పాటు చేసుకున్న ఇసుక రీచ్ దారులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు. మండలంలోని తరిమెల గ్రామం సమీపంలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ డంపులను అనంత పురం రూరల్ డిఎస్పి వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్నా నది నుంచి కొంతమంది అక్రమంగా ఏటువంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్నారని అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇసుక తరలిస్తున్నారనే ఆరోపణలున్న మండలంలోని తరిమెల, నిదనవాడ, కల్లుమడి, రాచేపల్లి, సలకం చెరువు, సోదనపల్లి, పోతురాజు కాలువ తదితర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ట్రాక్టర్లు,టిప్పర్ల ద్వారా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అనంతరం శింగనమల మండల కేంద్రంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ వారి కార్యాలయాన్ని తనిఖీ చేశారు. శింగనమల సీఐ కౌలుట్లయ్యను అడిగి మండల సమస్యలపై చర్చించడం జరిగింది.

---

## యాడికి కెనాల్ పూడికతీత పనులు చేపట్టేందుకు చర్యలు చేపడతాం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**యాడికి మేజర్ న్యూస్:** యాడికి కెనాల్ పూడికతీత పనులు చేపట్టేందుకు చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పేర్కొన్నారు. సోమవారం యాడికి మండలంలోని పచ్చరమేకలపల్లి వద్ద యాడికి కెనాల్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి, తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ క్రిష్టిపాడు రెగ్యులేటర్ నుంచి వచ్చే యాడికి కెనాల్ లో పూడిక తీత, జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టాలని కోరారు. ఇప్పటికే సొంత నిధులతో కొన్ని పనులు చేశామని, మిగిలిన పనులు చేపట్టాలని కోరారు. దీనివల్ల భూగర్భజాలలు పెరుగుతాయని ప్రజలు కోరారని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవా లని, అలాగే ప్రతి సంవత్సరం యాడికి కెనాల్ ద్వారా నీరు అందించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యాడికి కెనాల్ పూడికతీత పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మ్యాప్ ద్వారా యాడికి మండలంలో కెనాల్ కింద ఏఏ గ్రామాలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జల వనరుల శాఖ ఈఈ వెంకటేశ్వర్లు, ఏఈలు పెన్నారెడ్డి, శివశంకరప్ప, ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా చెక్కు అందజేత



అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్ : పదవీ విరమణ పొందిన మహిళా హోంగార్డు కృష్ణవేణికు ఆర్థిక సాయం ఒకరోజు గౌరవ వేతనం మొత్తాన్ని అందజేసిన జిల్లా హోంగార్డులను అభినందించిన జిల్లా ఎస్పీ జగదీష్ పదవీ విరమణ పొందిన మహిళా హోంగార్డు కృష్ణవేణికి తన చేతుల మీదుగా ఈరోజు రూ. 4,33,200/- విలువ చేసే చెక్కును జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్లో అందజేశారు. ఈమె...హోంగార్డుగా ఇటీవలే పదవీ విరమణ పొందారు. ఈనేపథ్యంలో జిల్లాలోని హోంగార్డుల గౌరవ వేతనం నుండి ఈ మొత్తాన్ని సేకరించి చెక్కు రూపంలో అందించారు. ఒకరోజు గౌరవ వేతనం ద్వారా ఈమొత్తాన్ని కృష్ణవేణికి అందించేందుకు సహకరించిన జిల్లా హోంగార్డులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఆర్ ఐ లు పవన్ కుమార్, రాముడు, ఆర్ ఎస్ ఐ జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ యోగాను అలవరచుకోవాలి..

### - జిల్లా జైల్ సూపరింటెండెంట్ రహమాన్

### - జిల్లా జైల్ ప్రాంగణంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ

అనంతపురం, క్రైమ్. మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా జైల్ ప్రాంగణం, రెడ్డిపల్లిలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జైల్ సూపరింటెండెంట్ రహమాన్ మాట్లాడుతూ ప్రజలందరి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని యోగా కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టడం జరిగిందని, జిల్లా జైల్ లో ఉన్నవారు అందరూ కూడా తమ ఆరోగ్యం కోసం యోగా చేసుకొని శారీరక, మానసిక ఆరోగ్యం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి డా.ఈబి.దేవి, జైల్ అధికారులు వసంతకుమార్, నాగరాజ్, హరీష్, చంద్రమోహన్, రవికుమార్, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.లాల్యా నాయక్, డెమో త్యాగరాజ్, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, వివేకానంద యోగ కేంద్రము యోగా గురువు రాజశేఖర్ రెడ్డి, ఈస్సా ఫౌండేషన్ ఆదిత్య, వారి సిబ్బంది, పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతూ.. జైల్ అధికారులు, సిబ్బంది, ఖైదీలు అందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకరమన్నారు. సమాజం లో వున్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని , ప్రజలందరూ యోగా చేయడం వల్ల ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందన్నారు. మనమందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకోగల మనో ధైర్యం, సంకల్పం ఇలాంటి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు. అందరూ యోగాను సాధన చేయాలని, యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, జిల్లాలో యోగా కార్యక్రమము విజయవంతంగా జరగడానికి మార్గదర్శనం చేస్తున్న జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్ కి, జైల్ లో జరగడానికి సహకరించిన సూపరింటెండెంట్ కు ధన్యవాదాలు తెలిపారు.

## కన్నుల పండుగగా కాశీ విశ్వనాథ పల్లకి సేవ

### - పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జ్ దంపతులు



ధర్మవరం: పట్టణంలోని శ్రీ కాశీ విశాలాక్షి సహిత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవస్థానం నందు సోమవారం సాయంత్రం ఉయ్యాలోత్సవం పల్లకి సేవ నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కైప ద్వారకనాథ్ శర్మ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం 7. 00 గంటలకు శివ భక్తాదుల మధ్య ఉయ్యాలోత్సవంతో పాటు పల్లకి సేవ వంటి కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు అర్చకులు తెలిపారు. పల్లకి సేవ ఉత్సవానికి ఉభయ సేవ కర్తలుగా శ్రీ ప్రఖ్య వెంకట హరీష్ శర్మ (జూనియర్ సివిల్ జడ్జ్) వీరి తల్లిదండ్రులు మోహన్ వీరి ధర్మపత్ని హైమావతి మరియు కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు అర్చకులు తెలిపారు. పట్టణంలోని అమ్మ, స్వామి వారి భక్తులందరూ ఈ మహోన్నతమైన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వహకులు కోరారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయడానికి దేవాలయ శివ భక్తాదులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## చల్లా బాబు రెడ్డి చిత్రపటానికి ఘన నివాళులర్పించిన వైసీపీ నాయకులు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త దీపిక వేణు రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి, వైయస్సార్సీపీ నాయకులు దివంగత చల్లాప ల్లి బాబు రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, ప్రగాఢమైన సంతాపాన్ని తెలిపి, మౌనం పాటించారు. ఈ సందర్భంగా వేణు రెడ్డి మాట్లాడుతూ బాబు రెడ్డి అకాల మరణం పార్టీకి తీరని లోటు అని, పార్టీ కోసం ఎన్నో సేవలు అందించిన ఒక మంచి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ ప్రజా ప్రతిని ధులు, పట్టణ మండల కన్వీనర్లు, రాష్ట్ర, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వైసిపి కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

### "జగన్ అంటే నమ్మకం - చంద్రబాబు అంటే మోసం" పుస్తకం ఆవిష్కరించిన

# వైసీపీ సమన్వయకర్త దీపికమ్మ

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త దీపికమ్మ చేతుల మీదుగా వైయస్సార్సీపి రాష్ట్ర కమిటీ ముద్రించిన "జగన్ అంటే నమ్మకం - చంద్రబాబు అంటే మోసం (వెన్నుపోటు)" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త దీపికమ్మ, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వెన్నుపోటు పొడిచారని, ప్రతి ఇంటికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పి పూర్తి స్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. అన్నదాత సుఖీభవ పథకం పేరుతో రైతులకు ఏడాదికి 20,000 పెట్టుబడి సహాయం ఇస్తామని చెప్పి ఇంతవరకు ఆ ఊసే లేదనీ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి తల్లికి వందనం ఇస్తాం అని చెప్పి, నేడు ఎన్నో షరతులతో కూడిన విధానాన్ని అమలు చేయడం మంచి పద్ధతి కాదని విమర్శించారు. రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో రాష్ట్రంలో అరాచక పాలన, విధ్వంస



పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో సూపర్-6 హామీల వరాల జల్లు కురిపించి, ఏడాది గడిచిన ఆ ఊసే లేదు ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సిపి ప్రజా ప్రతినిధులు, పట్టణ మరియు మండల కన్వీనర్లు, రాష్ట్ర, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వైసిపి కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల

# పరిష్కార వేదిక ఎల్లప్పుడూ ఉంటుంది - ఆర్డీవో

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ప్రజల సమస్యలను పరిష్కరించడా నికి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎల్లప్పుడూ ఉంటుందని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను వివిధ ప్రభుత్వ అధికారుల నడుమ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఏడు మండలాలకు చెందిన వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు పాల్గొనడం జరిగిందని, ఆయా మండలాల సమస్యలను ప్రజల ఆధ్వర్యంలో పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రతి సోమవారం ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికను డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకొని సుఖవంతమైన జీవితాన్ని గడపాలని తెలిపారు. ఇందులో ధర్మవరం ఆర్ఓఆర్ దరఖాస్తులు 01, బత్తలపల్లి ఎంప్లాయిస్ సర్వీస్ రిలేటెడ్ ఇష్యూ, ఆర్ ఓ ఆర్ 02, చెన్నై కొత్తపల్లి 0, కనగానపల్లి 0, ముదిగుబ్బ ఆర్ ఓ ఆర్ 01, రామగిరి 0,



తాడిమర్రి ఆర్ఓఆర్ 01 వెరసి మొత్తం ఆరు దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. ఈ దరఖాస్తులను ఆయా మండలాల అధికారుల ద్వారా విచారణ జరిపి సత్వరమే పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడు మండలాల వివిధ విభాగాల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

### మత పెద్ద ముసుగులో

# బాలికపై పలుమార్లు అత్యాచారం

### - గర్భం దాల్చిన బాలిక.. ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరింపులు

### - బాలిక తల్లి ఫిర్యాదుతో మత పెద్దపై పోక్సో కేసు నమోదు..

### - దిశా డిఎస్పి మహబూబ్ బాషా ఆధ్వర్యంలో విచారణ

### - కామాంధుడు ఫయాజ్ బాషాను అదుపులోకి తీసుకున్న పోలీసులు

అనంతపురం, క్రైమ్ మేజర్ న్యూస్: అతనొక మత పెద్ద. వారి మతస్థులకు మంచీచెడు చెబుతుంటాడు. అయితే ఆ పెద్దమనిషి ఓ బాలిక పట్ల కర్కశంగా ప్రవర్తించికాటేశాడు. ఫలితంగా ఆబాలిక గర్భందాల్చింది. లోకం తీరు తెలియని ఆ అమాయకురాలు కడుపులో బిడ్డను మోస్తోంది. ఈ అమానవీయ ఘటన అనంతపురం జిల్లాకేంద్రంలో చోటుచేసుకుంది. నగరానికిచెందిన యాభై ఏళ్ల మహమ్మద్ ఫయాజ్బానికంగా మసీదుల్లో మత పెద్దగా చలామణి అవుతున్నాడు. ఇతడికి సంతానం లేదు.బావమరిది కుమార్తెను పెంచుకుంటున్నాడు.ఆ చిన్నారి ఆలనా పాలనా చూసుకోవడానిక బంధువుల అమ్మాయిని రెండేళ్ల క్రితం తెచ్చుకున్నాడు. ఆ అమ్మాయిచదువుకోలేదు. అభం శుభం తెలియని అభాగ్యురాలిపై ఆ దుర్మార్గుడి కన్ను పడింది.కామ కోరికలు తీర్చుకోవాలనుకున్నాడు. అవకాశం కోసం ఎదురు చూసేవాడు. భార్య ఇంట్లో లేనపుడు బాలికకు మాయమాటలుచెప్పి దగ్గరకు తీసుకుని పలుమార్లు శారీరకంగా అనుభవించాడు. ఎవరికైనా చెబితేచంపేస్తానని బెదిరించేవాడు. దీంతో బాలిక మౌనంగా ఉండిపోయింది. ఇటీవల కడుపునొప్పి రావడంతో తల్లికి ఫోన్లో చెప్పింది.నగరానికి వచ్చిన బాధితురాలి తల్లి.. బాలికను రెండు రోజుల క్రితం నగరంలోని




ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లింది. పరీక్షించినవైద్యులు బాలిక ఆరునెలల గర్భవతి అనితేల్చారు. వారి సూచనతో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లడంతో అసలు విషయం బయటకుపొక్కింది. పోలీసులకు విషయం తెలియడంతో బాధితురాలిని ఓ హోంలో ఉంచారు.ఆమె నుంచి స్టేట్మెంట్.. రికార్డు చేశారు.కాగా నిందితుడు సంపన్నుడు కావడం, వారిమతంలో పలుకుబడి ఉండటంతో విషయంబయటకు పొక్కకుండా ప్రయత్నించినట్లు తెలిసింది. నిందితుడి ని దిశా డిఎస్పి మహబూబ్ బాషా అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం.

# ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కూటమి సర్కార్

## - జగన్ అంటే నమ్మకం - బాబు అంటే మోసం పుస్తక ఆవిష్కరణలో వైకాపా నాయకులు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: ప్రజా సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం విస్మరించిందని వైకాపా నాయకులు అన్నారు. వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి సూచనల మేరకు సోమవారం మండల కేంద్రంలోని హీరేహాళ్ లో వైకాపా మండల కన్వీనర్ గొడసలపల్లి రవీంద్రనాథ్ రెడ్డి, సోమలాపురం సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, బీసీ సెల్ తాలూకా అధ్యక్షుడు తొండా వెంకటేశులు, జిల్లా కార్యదర్శి సందీప్ గౌడ, మండల యూత్ అధ్యక్షుడు హెచ్ కె హనుమంత్ రెడ్డి, హీరేహాళ్ ఉప సర్పంచ్ కరిడి మల్లికార్జున, మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి సర్కార్ ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి, అబద్ధపు బూటకు హామీలు ఎన్నో ఇచ్చారని అవన్నీ నెరవేర్చే విధంగా సర్కార్ ను గుర్తుకు చేశారు. వైకాపా నాయకులపై అక్రమ కేసులు బనయించడంలో కూటమి సర్కార్ ఆరితేరిందన్నారు.. ఇప్పటికైనా కూటమి సర్కార్ వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంలో ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన ప్రతి ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగాడి జగదీష్, సర్మాస్, శ్రీరామ్ రెడ్డి, ఎర్రి స్వామి, వన్నూరు స్వామి, సింగాడి మంజునాథ్, చిత్రయ్య, హనుమంత్ రెడ్డి, వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు..

# విజయవంతముగా పాలిసెట్ కౌన్సిలింగ్ అవగాహన



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ పాలి టెక్నిక్ ధర్మవరం నందు సోమవారం నిర్వహించబడిన పాలిసెట్ కౌన్సిలింగ్ అవగాహన కార్యక్రమం విజయవంతముగా నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమం నకు వంద మందికి పైగా ర్యాంకర్లు గల విద్యార్థులు, వారి తల్లితండ్రులు హాజరు కావడం జరిగిందన్నారు. మొత్తం మీద ఈ అవగాహన సదస్సు అందరికీ ఉపయోగం పడటం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇటువంటి అవగాహన కార్యక్రమం కళాశాలలో నిర్వహించడం మాకెంతో ఉపయోగకరంగా ఉందని తల్లిదండ్రులు, విద్యార్థులు తెలిపారు. అనంతరం ర్యాంకర్ల సందేహాలను నివృత్తితో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో శాఖఆధిపతులు హేమాంజ, హరిబాబు, బాల జోషి, అధ్యాపకులు రాజేష్, మల్లికార్జున పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలి



ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలని దానధర్మస్టుసభ్యులు జల్లాకార్తీక్ తెలిపారు. సోమవారం స్థానిక బీఎస్ఆర్ బాలికల ఉన్నతపాఠశాలలోని 6వ తరగతి విద్యార్థులకు ఉచితంగా నోటుబుక్కులను ట్రస్టుసభ్యులు జల్లాకార్తీక్ ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రతిఏడాదిలాగే ఈ ఏడాది కూడా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా నోట్‌పుస్తకాలను అందజేస్తున్నా మన్నారు. విద్యార్థులు కూడా దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

# విద్య కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది...

## టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్

రామగిరి మేజర్ న్యూస్: విద్యా సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రామగిరి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కుంటిమద్ది జిల్లా పరిషత్ హై స్కూల్" నందు "సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర" కిట్లు స్కూలు విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మారుతి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్య కార్పొరేట్ గా ఉందని విద్యార్థులు సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకొని మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవలే తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లుల్లో సంతోషాన్ని నింపింది పుటమి ప్రభుత్వం అని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ పద్మనాభములు స్కూల్ ఉపాధ్యాయుల, స్కూల్ చైర్మన్ జగన్నాథ, జయచంద్ర నాయుడు, స్టోర్ డీలర్లు ఆనంద, రఘురాములు, స్కూల్ కమిటీ మెంబర్ బ్రహ్మ, తదితరులు పాల్గొనడం జరిగింది.



# వడ్డెర కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం స్థల పరిశీలన చేసిన ఎంపీ

## - భవనం నిర్మాణానికి రూ.80లక్షలు ఎంపి నిధులు - ఎంపికి ధన్యవాదములు తెలిపిన వడ్డెర్లు

గోరంట్ల, మేజర్ న్యూస్ : వడ్డెర్ల కమ్యూనిటీ భవనం నిర్మాణానికి హిందుపూర్ ప్లార్లమెంట్ సభ్యులు పార్థసారథి మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి లు స్థలపరిశీలన చేశారు. పుట్టపర్తి నియోజకవర్గం ఓడిసి మండలం మహమ్మదాబాద్ క్రాస్ దగ్గర సర్వే నెంబర్ 721లో ఎకరా భూమిని కేటాయించిగా వారు పరిశీలించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యుల పార్థసారథి మాట్లాడుచు వడ్డెర్ల అభివృద్ధి కి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని దానిలో భాగంగా నే భవనం నిర్మాణానికి రూ.80లక్షలు నిధులతో వడ్డెర కమ్యూనిటీ నిర్మిస్తానమన్నారు భవన నిర్మాణం కోసం స్థల పరిశీలన చేయడం జరిగిందన్నారు. పార్లమెంటు సభ్యులు బీకే పార్థసారథి, మాజీ మంత్రి



పల్లె రఘునాథరెడ్డి లకు వడ్డెర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కులస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి..

## - బిజెపి మండల అధ్యక్షుడు శ్రీనాథ్ - మండలంలో బీజేపీ వికసిత్ భారత్ సంకల్ప సభ...

రామగిరి మేజర్ న్యూస్: దేశ అభివృద్ధిలో ప్రతి కార్యకర్త భాగస్వాములు కావాలని రామగిరి బిజెపి మండల అధ్యక్షుడు శ్రీనాథ్ పేర్కొన్నారు. సోమవారం భారత్ 2047 సంకల్ప సభ కార్యక్రమం రామగిరి మండలంలో పేరూరు గ్రామం లో ఘనంగా బీజేపీ మండల అధ్యక్షుల అధ్యక్షతన ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు, వికసిద్భారత్ సంకల్ప సభ జిల్లా కోఆర్డినేటర్ రంజిత్ చౌహన్ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి కోడి రామ్మూర్తి రాప్తాడు అసెంబ్లీ కన్వీనర్ చైతన్య కిషోర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 11 సంవత్సరాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో భారత్ అమూల్యమైన మార్పులను అనుభవించిందని అన్నారు. శుచిత్వ భారతం, ఆత్మనిర్భర్ భారత్, డిజిటల్ ఇండియా, ఉజ్వలా, జనధన్, ఆయుష్మాన్ భారత్ , జల్ జీవన్ మిషన్ పథకం. మెకిన్ ఇండియా,స్కిల్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్ ,గరీబ్ అన్నా కళ్యాణ్ యోజన, ముద్రా యోజన,విశ్వ కర్మ యోజన లాంటి అనేక కీలక పథకాల ద్వారా దేశంలో పేద ప్రజలకు కోట్లాది మందికి



మోదీ ప్రభుత్వం మేలు చేసిందని అన్నారు. ప్రతి కార్యకర్త దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్య కర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రం కేంద్రం చొరవతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా వికసిద్భారత్ సంకల్ప సభ , రామగిరి మండల మైనార్టీ సెల్ ఇంచార్జ్ ఇనైతుల్లా, రాప్తాడు అసెంబ్లీ మీడియా ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి, తదితర కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా కృష్ణపురం ఆఫ్సర్‌కి ఉత్తమ రక్తదాత అవార్డు

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా రక్త బంధం ట్రస్ట్ సభ్యుడు, మనం ఫౌండేషన్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కమిషన్ సభ్యుడు ధర్మవరం పట్టణానికి చెందిన కృష్ణాపురం ఆఫ్సర్ కి మనం ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ వారి నుంచి బెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు-2025 లభించింది. అప్సర్ గత 6 సంవత్సరాలుగా రక్తదానం చేయడమే కాక రక్తదాన శిబిరాలు, తలసేమియా వ్యాధి గ్రస్తులకు సమయానికి బ్లడ్ అందించే సేవలతో చురుగ్గా పాల్గొంటున్నందుకు వారి అత్యుత్తమ సేవలను గుర్తించి, ఈ బెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డుకు ఎంపిక చేసామని మనం ఫౌండేషన్ అధ్యక్షులు చైర్మన్ అడ్వకేట్ డాక్టర్



చక్రవర్తి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ డాకృష్ణపురం ఆఫ్సర్ ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆఫ్సర్ మాట్లాడుతూ ఈ అవార్డు లభించినందుకు సంతోషంగా ఉందని, మరింత బాధ్యత పెంచిందని, అత్యవసర సమయంలో ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి మనం కూడా మన స్నేహితులని రక్తదానం వైపు ప్రోత్సహిస్తూ మనవత్వాన్ని చాటుకోవాలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.

# కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి..

ధర్మవరం మేజర్ న్యూస్:మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ పారిశుద్యకార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ కు కార్మికులు సోమవారం వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీలో అనేక సంవత్సరాలుగా సమస్యలు పరిష్కరించాలని విన్నవించిన పరిష్కారం కాలేదని ఇంజనీరింగ్ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు బొగ్గునాగరాజు, పారిశుద్యకార్మికసంఘం పట్టణ అధ్యక్షుడు బాబులు పరిటాలశ్రీరామ్ కు విన్నవించారు. సుప్రీం కోర్టు తీర్పుప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఆప్కాస్ విదానాన్ని రద్దు చేస్తే కార్మికులందరి నిరెగ్యులర్ చేయాలని, ఉద్యోగభద్రత కల్పించాలని తదితర డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. పరిటాలశ్రీరామ్ ను కలిసిన వారిలో ఇంజనీరింగ్ జిల్లా నాయకులు అనిల్, పట్టణ సెక్రటరీ జయకృష్ణ, ఉపాధ్యక్షుడు పెద్దన్న, నాయకులు కాటమయ్య, దస్తగిరి, ఓబుళేశు, చెన్నకేశవులు ఉన్నారు.



# ఇంటర్మీడియట్ ప్రథమ, 8వ, 9వ తరగతులకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోండి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని గుట్ట కింద పల్లి వద్దగల ఆదర్శ (మోడల్ స్కూల్) పాఠశాల, జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరమునకు, 8వ తరగతి, 9వ తరగతి ప్రవేశాలకు తల్లిదండ్రులు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పద్మశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పాఠశాల కళాశాలలో నేరుగా అడ్మిషన్లు ఉండవని స్పష్టం చేశారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరానికి మాత్రమే ప్రవేశాలు ఉంటాయని, రెండవ సంవత్సరానికి (సెకండ్ ఇయర్) కు ఉండవని తెలిపారు. అదేవిధంగా ఎనిమిదవ, 9వ తరగతి లకు కూడా నేరుగా అడ్మిషన్లు ఉండవని, ప్రతి తరగతికి ఆన్లైన్లోనే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మెరిట్ వచ్చిన విద్యార్థులకు మాత్రమే మంచి ప్రాధాన్యత ఇవ్వబడును అని తెలిపారు. ఈ అవకాశం ఈ నెల 20వ తేదీ వరకు మాత్రమే గడువు ఉందని తెలిపారు. ఈ చక్కటి అవకాశాన్ని తల్లిదండ్రులు తమ పిల్లల కోసం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షుడిగా నాగోనపల్లి ఎమ్ శివకుమార్



అమరాపురం మేజర్ న్యూస్ జూన్ 16: రాష్ట్ర ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షుడు సురేష్ రుద్రపోగు మాదిగ ఆదేశాల మేరకు జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్ ఆర్ నరసింహులు మాదిగ , మడకశిర నియోజకవర్గం అధ్యక్షుడు ఏ గంగాధర్ మాదిగ వారి ఆధ్వర్యంలో అమరాపురం మండలం నూతన ఎమ్మార్పీ ఎస్ మండల అధ్యక్షుడిగా నాగోనపల్లి ఎమ్ శివకుమార్ ను అధికారికంగా నియమించినట్లు వారు ఓ ప్రకటనలో తెలిపారు. మండల అధ్యక్షుడు ఎన్ శివకుమార్ మాట్లాడుతూ మండలంలోని ఎమ్మార్పీఎస్ నూతన కమిటీకి ముఖ్యంగా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలానే ఈ బాధ్యతను నాకు అప్పగించిన పెద్దలు ఎంఆర్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ వారికి , రాష్ట్ర, జిల్లా, తాలూకా అధ్యక్షులకు ఎమ్మార్పీఎస్ పోరాట కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం



కదిరిరూరల్, మేజర్ న్యూస్ : కదిరి మండలంలోని పట్నం పి. హెచ్.సి పరిధిలోని కదిరి కుమ్మరవాండ్లపల్లి 2 హెచ్ డబ్ల్యు సి నందు క్షయ వ్యాధి పై అవగాహనకల్పించారు. ఈ కార్యక్రమం లో టిబి సూపర్వైజర్ శ్రీనివాసులు మాట్ల డుతూ మనం బాగుండాలంటే మన ఊరు బాగుండాలి, మన ఊరు బాగుండా లంటే మనమందరు బాగుండాలి.. అందు కోసము ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధిపై పోరాడా లని అందుకోసం అందరూ సంసిద్ధం కావాలని తెలియజేశారు. రెండు వారాలకు మించి దగ్గు ఉన్నవారు సాయంత్రం పూట జ్వరం వచ్చి వారు అందరూ కూడా దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రి నందు గళ్ళ పరీక్షలు చేయించు కొని ముందస్తుగా వ్యా ధి నిర్ధారణ చేసుకొని మందులు ఆరు నెల లు వాడి బాగుండా లని తెలియజేశారు. పరీక్షలు, మందులు అన్ని ఉచితంగా ఇస్తూ రోగి యొక్క పౌష్టిక ఆహారం కోసము ప్రతినెల 1000 రూపా యలు చొప్పున 6000 రెండు విడతలుగా పేషెంట్ యొక్క బ్యాంకు ఖాతాలో జమవుతుందని తెలియజేశారు. ఆరు నెలలు మందులు వాడి సంపూర్ణ ఆరోగ్యము కావాలని తెలియజేస్తూ ఇక్కడ ఈ విషయాలు విన్న ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ వ్యాధిని ముందుగా గుర్తించేందుకు సహా య పడాలని తెలియ జేశారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ వినోద్ కుమార్, ఎం ఎల్ హెచ్ పి స్రవంతి, ఆరోగ్య కార్యకర్త సుశీల, ఆశాలు అంజనమ్మ, రెడ్డమ్మ, 104 సిబ్బంది పాల్గొన్నారు.

## నూతనంగా పాఠశాలల్లో చేరిన ఉపాధ్యాయులు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా 29 మంది ఉపా ధ్యాయులు నూతనంగా పాఠశాలలో చేరారని మండల విద్యాశాఖాధికారులు గోపాల్ నాయక్, సుబ్బిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీ లలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల నుండి 29 మంది ఉపాధ్యాయులు మండలంలోని వివిధ పాఠశాలల్లో విధులలో చేరారని తెలిపారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తన విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే విద్యార్థులకు ఉత్తమమైన విలువ లతో కూడిన విద్య నందించి బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి సంఘ పక్షాన కృషి చేస్తామని తెలిపారు. అనంతరం నూతన ఉపాధ్యాయులకు విధుల్లో చేరుటకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మురళి, శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, సాంబశివారెడ్డి ,ప్రకాష్ రెడ్డి, గంగయ్య, హబీబుల్లా, పూర్ణానంద రెడ్డి, వేణుగోపాల్, శ్రీనివాసులు, జ్యోతి, ఉషారాణి, వనజ, పుష్పలత, వింధ్యా రాణి, ప్రసన్నలక్ష్మి ప్రియాంక రూప తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ప్రారంభం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం పట్టణం ధర్మపురం నందు ఉన్న షాదీ మహల్ లో ఉచిత కుట్టుమిషన్ శిక్షణా కార్యక్రమాన్ని మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురం మహిళలకు ప్రత్యేకంగా కుట్టు మిషన్ లను దాదాపుగా 10 శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నా మని, 90 రోజులలో ఇచ్చే ఉచిత శిక్షణలో 75% హాజరు ఉంటే ఉచిత కుట్టు మిషన్ ను మరియు సర్టిఫికెట్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇప్పించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ శిక్షణ ద్వారా పేద ప్రజల జీవన ప్రమాణాలు, ఉపాధి కల్పనా జరిగి కుటుంబ ఆదాయం, మహిళల్లో ఆత్మస్థైర్యం పెరుగు తుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అశ్వర్థ నారాయణ, అంజి, షబ్బీర్, ఇర్షాద్ మెప్మా సిబ్బంది సీఓలు, ఆర్పీ లు, మహిళలు పాల్గొన్నారు.

# పి.సడ్లపల్లిలో ఘనంగా శివాలయంలో కలశ స్థాపన.. నవగ్రహ ప్రతిష్టాపన

లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి మండలం లోని పులమతి పంచాయతీ పరిధిలోని పి.సడ్లపల్లి లో శివాలయంలో రెండు రోజులపాటు జరిగిన కార్యక్రమంలో భాగం గా సోమవారం ఉద యం నవగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళా పూజ, కళాకర్షణ, కళా హెూమం, నేత్రోన్మీలనం, ప్రాణప్రతిష్టాపన, నిరీక్షణ, కలశపూజ, గణపతి అదిత్యాధి నవగ్రహ పురస్సర రుద్రహెూమం, శాంతి హెూమం, మూర్తి హెూమం, మహాసం గళారతి తదిర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హిందూపురం మున్సిపల్, వైస్ చైర్మన్ బలం రామిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం తీర్థప్రసాదాలు విని యోగం చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ వైస్ చైర్మన్ బలరాం రెడ్డి , గ్రామ సర్పంచ్ అశ్వర్థ నారాయణ, వైఎస్సా ర్సీపీ విద్యార్థి సంఘం



జిల్లా కార్యదర్శి నాగభూషణ, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందుసోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా పిల్లల చదువు విషయంలో తల్లిదం డ్రులకు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలిచేం దుకు ప్రారంభించిన టువంటి తల్లికి వందనం పథకానికి కృతజ్ఞతగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు,కదిరి నియోజకవర్గ శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ చిత్ర పటాలకు జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల నందు ఎస్ఎంసి చైర్మన్ రెడ్డి నాయక్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ కొండ య్య, మాజీ సింగల్ విండో అధ్యక్షులు అధ్యక్షులు అప్పిరెడ్డి వెంకటర మణారెడ్డి, లక్ష్మీ నర్సారెడ్డి, తుపల్లి సర్పంచ్ సిద్దారెడ్డి, మాజీ సర్పంచ్ కాకర్ల రవీంద్రారెడ్డి ఎంఈఓ కృష్ణ నాయక్ ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ముంతాజ్, అక్రమ్,దోనికొండ ఆనంద్, సికిందర్ డీలర్ బాబు, బుసన గారి సూర్య శేఖర్ రెడ్డి,రమణారెడ్డి మరియు విద్యార్థిని ,విద్యార్థులు తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న వీరాభిమాని మృతిపై నివాళులు



లేపాక్షి ,మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు, జగనన్న వీరాభిమాని చల్లపల్లి బాబు రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ హిందూపురం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వైసిపి నాయకులు ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళలు ర్పించారు. పార్టీ కోసం ఆయన చేసిన కృషిని నాయకులు కొనియాడారు..ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సయ్యద్ నిసార్ ,వైస్ ఎంపీపీ అంజినరెడ్డి ,కో ఆప్షన్ బషీర్, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ మల్లన్న, మాధవ రెడ్డి, చలపతి, ఈడిగ శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, సోషల్ మీడియా శ్యాం ప్రసాద్ రెడ్డి, నియోజకవర్గం గ్రీవెన్స్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు మానేంపల్లి రామాంజనేయులు, మండల వైస్ కన్వీనర్ లు రవీంద్ర రెడ్డి,మైదుగోళం రామాంజి, సీనియర్ నాయకులు బోర్ల అంజినరెడ్డి,మండల ఎస్సీ సెల్ తిప్పన్న, ప్రధాన కార్యదర్శులు డీలర్ నరస,బింగిపల్లి భాస్కర్ రెడ్డి,గలిబిపల్లి మంజునాథ్,నాగేపల్లి సమీఉల్లా, యువ నాయకులు చరణ్ రెడ్డి,సిరివరం రవికుమార్,కార్యదర్శులు కొండూరు నరసింహులు, రామకృష్ణ రెడ్డి,లేపాక్షి అంజిన రెడ్డి,నాయనపల్లి రామాంజి, సాకిబ్, మొహమ్మద్, గంగాధర్, రామాంజనరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కోడిపల్లి జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : ప్రగతి శీల నారీ సంఘం ఆధ్వ ర్యంలో సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాల యం వద్ద నిరసన వ్యక్తం చేశారు. పిఎస్ఎస్ జిల్లా కార్యదర్శి సుగుణమ్మ మాట్లాడుతూ మునిసిపల్ పరిధిలోని 34వ వార్డు నందు సొంత ఇల్లులు లేని అర్హులైన నిరుపేదలు సర్వే నెం.1778-1 నందు గల ప్రభుత్వ భూమిలో ఇల్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారు. అయితే సదరు ఇండ్లకు సంబంధించి ఇప్పటికే రెండేళ్లకు పైబడి కావస్తున్న, ఇప్పటివరకు సంబంధిత ప్రభుత్వ అధికారులు కనీస మౌళిక సదుపాయాలు అనగా త్రాగు నీరు వసతి, విద్యుత్ సరఫరా ఏర్పాట్లు గాని, కనీసం రాకపోకలు అనువైన రోడ్లను ఏర్పాటు చేయలేదన్నారు. ఈ విషయమై పలుమార్లు సంబంధిత అధికారులు అనగా కదిరి మండల తహశీల్దారు, కదిరి మున్సిపల్ కమిషనర్, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు అర్జీల ద్వారా మా సమస్యలను తెలిపిన పట్టించుకోలేదన్నారు.. సంబంధిత కదిరి మునిసిపల్ అధికా రులు కూడా మంచి నీటి సరఫరా, వీధి లైట్లు, రాకపోకలకు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లాంటి మా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న, నరసమ్మ, లక్ష్మీనరసమ్మ, సరోజ, గంగోజి , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన వేరుశనగ కాయలు పంపిణీ



నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని జోగన్న పేట పంచాయతీ బొమ్మిరెడ్డి పల్లి యందు రైతు సేవా కేంద్రంలో వ్యవసాయాధి కారులు విత్తన పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా మండల కన్వీనర్ రాజ శేఖర్ బాబు విచ్చేసారు. ఆయన చేతుల మీదుగా రైతన్న లకు సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలు అందజేశారు. రైతన్నలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలన్నారు.రబి సీజన్లో సకాలంలో వేరుశనగ కాయలను అందుబాటులోకి తెచ్చి. ఇచ్చిన హామీ మేరకు రైతులకు అండగా నిలబడిన ప్రభుత్వం మనదని పేర్కొన్నారు.

## మండల వ్యవసాయ అధికారి మధుసూదన్




తలుపుల, మేజర్ న్యూస్:: వ్యవసాయ అధికారిగా మధుసూదన్ బాధ్యతలు చేపట్టా రు. కదిరి మండలం నుంచి సాధారణ బది లీల్లో భాగంగా భూ సంరక్షణ కేంద్రం నుంచి తలుపుల మండలం వ్యవసాయ అధికారిగా తలుపుల మండలం కు మధుసూదన్ వచ్చినట్లు తెలిపారు. వీరికి వ్యవసాయ ఉత్పత్తి క్షేత్రం అధి కారులు సాధారణంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా నూతన ఏవో మధుసూదన్ మాట్లాడుతూ తలు పుల మండలంలోని విత్తన ఉత్పత్తి అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు

### – తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి

### – మాజీ మంత్రి పేర్ని నాని, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి, దేవినేని అవినాష్‌లపై ధ్వజమెత్తిన జెసి

అనంతపురం మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం అనుక్షణం పరితపించే నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం తన నివాసంలో ఆయన మీడియా సమావేశాన్ని నిర్వహించి రాష్ట్ర మాజీ మంత్రి పేర్ని నాని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత దేవినేని అవినాష్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత కూడా మీకు లేదని మండిపడ్డారు. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు నిత్యం పరితపిస్తున్నారని తెలిపారు. ఆయనకు చేతకాక కాదు ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి కోసం ఎంతో చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో లోకేష్ యాత్ర పెడితే అడ్డుకోవడమే కాకుండా మాట్లాడకుండా మైకులు లాక్కున్నారన్నారు. వైసీపీ నేతలు మాజీ ఎమ్మెల్యేలు మీరు పుణ్యాత్ముల అంటూ ప్రశ్నించారు. చంద్రబాబు



ముఖ్యమంత్రి అయిన తరువాత రివేంజ్ అనేది లేదు ఉంటే మీ పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. వైయస్ఆర్సీపీ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతుంటే టిడిపి నేతలు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. దేవినేని అవినాష్ నువ్వు గాలి వస్తే పోయేలా ఉన్నావ్ నువ్వు కూడా మాట్లాడతావా అని ఎద్దేవా చేశారు. నా భార్యపై పది కేసులు నా కోడలిపై రెండు కేసులు నా కొడుకు పై ఎన్నో కేసులు పెట్టారన్నారు. పేర్ని నాని నీ భార్యను ఎవరు బండబూతులు తిట్టలేదు నా భార్యను ఏం తిట్టారో నాకు తెలుసు ఆ బాధ నాకు ఉందన్నారు. గెస్ట్ హౌస్ లో నువ్వేం చేస్తున్నావు నాకు తెలుసు నీది పెద్ద చరిత్ర ఉందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చరిత్ర ఉందంటున్నారు దమ్ముంటే తాడిపత్రిలో రమ్మనండి చూద్దామని సవాలు విసిరారు. కోర్టు స్టేలు ఉన్నాయని బెదిరింపు ధోరణితో వ్యవహరిస్తున్నారు తమకు కూడా స్టేలు ఉన్నాయి సుప్రీంకోర్టు ద్వారా స్టే ఇచ్చినప్పుడు ఆ స్టే ఏమైందని ప్రశ్నించారు. ఆధారాలతో నేను రెడీగా ఉన్నానని మీరు సిద్ధమా అంటూ సవాలు విసిరారు. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి జైలు బాగా చూసుకోండి అంటున్నారు ఇప్పుడు మిమ్మల్ని కొడితే ఎవరేం చేస్తారో చూస్తాం అని హెచ్చరించారు. చంద్రబాబు లా అండ్ ఆర్డర్ను మెయింటైన్ చేసుకున్నాడు. చంద్రబాబు తమకు ఒక 30 రోజులు ఫ్రీగా వదిలేస్తే ఎవరేమీ మాట్లాడుతున్నారో వారి మాటల్లో చూపిస్తామని తెలిపారు. పేదల బియ్యాన్ని సరిహద్దులు దాటించిన పేర్ని నాని నువ్వా మాట్లాడేది అని మండిపడ్డారు. వైయస్ఆర్సీపీ నేతలకు చంద్రబాబు అండగా ఉన్నారని లేకపోతే మీ పరిస్థితి ఇలా ఉండేది కాదని తెలిపారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# తల్లికి వందనంతో ముఖ్యమంత్రి చిరస్థాయిగా

# ప్రజల గుండెల్లో నిలిచి పోయారు..

### – ప్రజల తీర్పును అవమానపరిచే వైసీపీ నేతలకు స్థానం లేదు

### – ముస్లింల సంక్షేమం, అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం..

### – మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, మేజర్ న్యూస్ : సూపర్ సిక్స్ హామీల లో భాగంగా తల్లికి వందనం పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేశారని.. ఈ పథకం అమలుతో ప్రజల గుండెల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిరస్థాయిగా నిలిచి పోతున్నారని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ తల్లికి వందనం పథకం కేవలం ఆర్థికంగా కాకుండా భావోద్వేగా పూరితంగా మానవీయతను ప్రతిబింబించే గొప్ప పథకం అంటూ కొనియాడారు. దేశ చరిత్రలో 64 లక్షల మంది విద్యార్థులకు సంబంధించి వారి తల్లుల ఖాతాల్లో నగదును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జమ చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి వస్తున్న ప్రశంసలు, ఆదరణను చూసి ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలకు తెరలేపారని విమర్శించారు. రాష్ట్రంలో ముస్లింల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేసింది తెలుగుదేశం పార్టీనే అని తెలిపారు. ముస్లింలకు ఏ సమస్య వచ్చినా తెలుగుదేశం ప్రభుత్వం వారికి అండగా నిలిచిందని తెలిపారు. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి జగన్మోహన్ రెడ్డి ఓర్వలేక ప్రజల దృష్టిని మరల్చడానికి వక్ఫ్ పేరుతో కొత్త నాటకానికి తెరలేపారని ఎమ్మెల్యే విమర్శించారు. ఓవైసీ ఉచ్చు లో ముస్లిం సోదరులు పడవద్దని ఎమ్మెల్యే




తెలియజేశారు. వక్ఫ్ చట్టం ఎలా ఉన్నా రాష్ట్రంలో ముస్లింలకు సంబంధించిన ఆస్తులను పరిరక్షించడానికి ఓటమి ప్రభు త్వం కృత నిశ్చయంతో ఉందని ఎమ్మెల్యే తెలియజేశారు. మళ్లీ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వస్తుందని, జగన్మోహన్ రెడ్డి 2.0 ప్రభుత్వాన్ని చూస్తారని, రాష్ట్ర ప్రజలను నమ్మిస్తూ భ్రమలో ఉన్నారంటూ ఎద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డి పార్టీ కి 11 సీట్లు రాష్ట్ర ప్రజలు ఎందుకు ఇచ్చారని అర్థం చేసుకోకుండా మళ్లీ వైసిపిదే అధికారం అంటూ మాట్లాడడం హాస్యాస్పదం గా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన మొదటి నెలలో వృద్ధులకు 4000 పింఛన్, మెగా డీఎస్సీ ఇతర హామీల ను అమలు చేశారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డికి కుటుంబ బాంధవ్యాలు అర్థం కావని విమర్శించారు. తమకు చట్టం, ప్రజాస్వామ్యం పట్ల తమకు గౌరవం ఉందని, శిలా ఫలకాలను పగలగొట్టిన వారికి మద్దతుగా నిలిచిన వైసిపి నాయకులకు సిగ్గుండాలి అంటూ మండిపడ్డారు. మతా లు పేరుతో చిచ్చు పెట్టాలని చూస్తున్న వారి పట్ల ముస్లిం సోదరులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలు మార్పును ఎంచుకున్నారని, కదిరి నియోజకవర్గం అభివృద్ధి చేయడమే తన ఆశయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నియోజకవర్గంలో విచ్చల విడిగా వైసీపీ నాయకులు భూకబ్జాలకు పాల్పడ్డారని, అనధికార లేఔట్ ల ద్వారా వైసిపి వారు సంపాదించుకున్నారని దీనివల్ల మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన వారిపై చర్యలు ఉంటాయని, వైసిపి నాయకులను ప్రజల దూరం పెట్టాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఈ సంవత్సరం కాలంలో ఎక్కడ కూడా భూ కబ్జాలకు పాల్పడలే దని తెలిపారు. సమావేశంలో టిడిపి నాయకులు కెఎస్ బహవుద్దీన్, సీఏ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు




## ఫిర్యాదుదారులకు న్యాయం జరిగే విధంగా చూస్తాం : జిల్లా ఎస్పీ

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :- ఫిర్యాదులపై చట్టపరిధిలో విచారణ జరిపి తగు సమయంలో బాధితులకు న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో పాల్గొని 80 ,ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో చట్ట ప్రకారం విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యాక్రమంలో కుటుంబ కలహాలు, భూ సమస్యలు , సైబర్ మోసాలు , ఆస్థి పంపకాలు వంటి వాటిపై ఫిర్యాదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ , మహిళా పిఎస్ డిఎస్పి ఆదినారాయణ , లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



## '2047 నాటికి వికసిత భారత్
## బీజేపీ దూరదృష్టితో కూడిన ప్రతిజ్ఞ

తాడిమర్రి, మేజర్ న్యూస్ బీ మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయం నందు వికసితభారత్ కార్యక్రమం ధర్మవరం అసెంబ్లీ ఇన్చార్జి గంగలకుంట గోపాల్ రెడ్డి బిజెపి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్ ఆధ్వర్యంలో సోమవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్ళ పూర్తయ్యే 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన "వికసిత భారత్"గా తీర్చిదిద్దాలనే మహత్తర లక్ష్యాన్ని ప్రతిజ్ఞగా తీసుకుంది. ఈ విజన్ దేశ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, పర్యావరణ మరియు పరిపాలన రంగాలలో సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుంది2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి, అభివృద్ధి చెందిన దేశంగా మార్చడం.ఆర్థిక వృద్ధి, సామాజిక ప్రగతి, పర్యావరణ సుస్థిరత మరియు సుపరిపాలన వంటి అంశాలను ఇందులో చేర్చడం.ప్రతి పౌరుడికి జీవన ప్రమాణాలు మెరుగుపరచడం వికసిత భారత్ ఏ 2047" అనేది 140 కోట్ల మంది భారతీయుల కలల తీర్మానం అని ప్రధాని మోదీ పదేపదే నొక్కి చెప్పడం. యువత, విద్యావేత్తలు, విద్యార్థులు, పౌర సమాజం, పరిశ్రమలు, రాష్ట్ర ప్రభుత్వాలతో విస్తృత సంప్రదింపులు జరిపి ఈ విజన్ డాక్యుమెంట్ను రూపొందించడంలో ప్రధాని మోడీ చొరవ. "సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్" (అందరితో కలిసి, అందరి అభివృద్ధి, అందరి నమ్మకంతో, అందరి కృషి ద్వారా) అనే మంత్రాన్ని ఈ లక్ష్యం సాధనకు పునాదిగా పేర్కొనడం. బీజేపీ తన ఎన్నికల మేనిఫెస్టో (సంకల్ప్ పత్ర)లో "మోదీ గ్యారెంటీ, 2047 నాటికి వికసిత్ భారత్" థీమ్ను ప్రధానంగా ప్రస్తావించడం.ఉచిత రేషన్, పేదలకు ఇళ్ల నిర్మాణం, ఉమ్మడి పౌరస్మృతి అమలు, జమిలి ఎన్నికలు, ఉచిత వైద్యం వంటి హామీలు ఈ విజన్లో భాగమేనని పేర్కొనడం.2047 నాటికి "వికసిత భారత్" లక్ష్యం ఒక సవాలుతో కూడుకున్నదైనప్పటికీ, బీజేపీ నాయకత్వంలో, దేశ ప్రజల భాగస్వామ్యంతో ఇది సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేయడం. కేవలం ఒక రాజకీయ పార్టీ లక్ష్యం కాదని, దేశ భవిష్యత్తు కోసం తీసుకున్న ఒక జాతీయ ప్రతిజ్ఞ అని నొక్కి చెప్పడం.అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొంక నాగార్జున, బిల్లే చంద్ర మోహన్, మర్రిమకులపల్లి నారాయణస్వామి, భాస్కర్ నాయుడుబిజెపి నాయకులు బూతు అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామగిరి ఆదర్శ పాఠశాలలో
## ఖాళీ సీట్లు భర్తీకి అప్లై చేసుకోండి..

ప్రిన్సిపాల్ సర్వేశ్వరి

రామగిరి మేజర్ న్యూస్: మండలం లో ఆదర్శ పాఠశాల యందు 6,7,8,9, ఇంటర్ మొదటి సంవత్సరం, తరగతు లలో మిగిలిన సీట్లలో విద్యార్థులు చేరుటకు ఆన్లైన్లో అప్లై చేయుటకు ఈనెల 20వ తేదీ చివరి తేది అని ప్రిన్సిపాల్ సర్వేశ్వరీ తెలిపారు. సమాచారం కొరకు పాఠశాల యందు సంప్రదించ వలసిందిగా కోరడమైనది.

## పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకాలపై ప్రజలకు అవగాహన

తాడిమర్రి ,మేజర్ న్యూస్ బీ పోస్టల్ డిపార్ట్మెంట్ గ్రామీణ ప్రజలకు అందించే పలు రకాల పథకాల గురించి తాడిమర్రి లో సోమవారం ప్రచారం నిర్వహించారు. మెయిన్ బజార్లో పోస్టల్ సిబ్బంది పోస్ట్ మాస్టర్ నూర్ మహమ్మద్ ఎంవో బుడ్డన్న తదితరులు గ్రామంలో ర్యాలి నిర్వహించారు . ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆర్థికంగా బలోపేతం కావడానికి తపాలా బీమా పథకాలు ఎంతగానో తోడ్పడతాయి. తక్కువ ప్రీమియంతో ఎక్కువ ప్రయోజనాలను అందించే ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని" కోరారు. పలు ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లి పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రభుత్వ ఉద్యోగులకు అలాగే ఇతర ప్రజలు కూడా అందించడం జరుగుతుందని కావున వెంటనే తాడిమర్రి మీద పోస్ట్ ఆఫీస్ కి వచ్చి పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకోవాల్సిందిగా ఈ సందర్భంగా ప్రజలకు కోరారు . ఈ కార్యక్రమ0లో గుడ్డంపల్లి నారాయణస్వామి , సన్నీ పాల్గొన్నారు.




## జిల్లాలో గిరిజనుల
# అభివృద్ధికి ప్రణాళిక

– జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి. మేజర్ న్యూస్:– భారత ప్రభుత్వ గిరిజన మంత్రిత్వ శాఖ గిరిజనుల అభివృద్ధి కోసం దర్తీ అభ జన జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం ద్వారా పలు చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ధర్తీ అభ కు సంబంధించిన పోస్టర్ ను విడుదల చేస్తూ జిల్లాలోని మూడు మండలాల కు సంబంధించిన మూడు గ్రామాలలో మౌలిక సదుపాయాలను గుర్తించి ప్రభుత్వానికి నివేదించే ప్రక్రియను చేపడుతోందన్నారు. 17 శాఖల సమన్వయంతో 25 స్కీముల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. జూన్ 15వ తేదీ నుండి జూన్ 30 వరకు ఎంపీడీవోలు సంబంధిత శాఖల సమన్వయంతో అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు. ఈ సదస్సులో ప్రజలు పొల్గొని ఆధార్, బ్యాంకు ఖాతా, హెల్త్ కార్డు, గ్యాస్ కనెక్షన్, జాబ్ కార్డు, విద్యుత్ కనెక్షన్, కుళాయి కనెక్షన్, అటవీ భూ సమస్యలు, ఇంటి నిర్మాణము వంటి సమస్యలు పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం ద్వారా గిరిజన సముదాయాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

## నేడు మండల సర్వ సభ్య సమావేశం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండల సాధారణ సర్వసభ్య సమావేశం నేడు మండల పరిషత్ కార్యాలయం లో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పీ .దివాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో మండలం లో జరుగుతున్న అభివృద్ధి పనులు, అన్ని శాఖలలో జరుగుతున్న పథకాలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు, మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా తమ శాఖల వారిగా పూర్తి స్థాయి నివేదికలతో సర్వసభ్య సమావేశంకు హాజరుకావాలని ఎంపీడీవో తెలిపారు.

## వాహనాల తనిఖీలు



అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్: జిల్లాలోని ప్రధాన పట్టణాల్లోని అన్ని కూడళ్ళు, హైవే, ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాలలో ఆయా పోలీసులు విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. ద్విచక్ర వాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని... సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని తెలియజేశారు... రోడ్డు భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు. మైనర్ల వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ మొదలైన ఉల్లంఘనలకు జరిమానాలు విధించారు.

# పదవి విరమణ పొందిన రామన్నకు ఘన సన్మానం



హిందూపురం మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలో సమాచార శాఖలో పనిచేసి పదవి విరమణ పొందిన జింకల రామన్న కు సోమవారం హిందూపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల్లో సుదీర్ఘకాలం సమాచార శాఖలో పనిచేసి ఎంతోమంది పాత్రికేయులు మన్ననలు పొంది మధ్యతరగతి నుంచి వచ్చి ఉన్నత పదవులు అవరోధించారని తన 14వ ఏట పాముకాటుకు గురై కుడికాలు తీసివేసి నప్పటికీ ఎక్కడ నిరుత్సాహ పడకుండా ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలన్న దృఢ సంకల్పంతో అంగవైకల్యం ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా చదివి నాలుగవ తరగతి ఉద్యోగంలో చేరి అనంతపురం జిల్లాలో దాదాపు 31 సంవత్సరాలు సమాచార శాఖ లో పనిచేసి జిల్లా విభజన అనంతరం సత్యసాయి జిల్లాలో మూడు సంవత్సరాలు సూపర్వైజర్ గా పనిచేసి పదవి విరమణ పొందిన రామన్న ఎంతోమంది పాత్రికేయు లకు ఆదర్శనీయమని కొనియాడారు. ఎన్నో కష్టాలను ఎదుర్కొని ప్రభుత్వ ఉద్యోగం సాధించి తన పిల్లలను మంచి చదువులు చదివించి సమాజానికి ఆదర్శంగా నిలిచిన జింకల రామన్న హిందూపురం ప్రెస్ క్లబ్ లో ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేసుకోవడం సంతోషించదగ్గ విషయం అన్నారు. అనంతరం రామన్న మాట్లాడుతూ హిందూపురం ప్రెస్ క్లబ్ పాత్రికేయులు తన సేవలను గుర్తించి ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేయడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఎల్లప్పుడూ పాత్రికేయుల అభ్యున్నతి కోసమే కృషి చేస్తానని పదవి విరమణ పొందినప్పటికీ పాత్రికేయులకు లాంటి సమాచారాన్నైనా అడిగి తెలుసుకోవచ్చు అన్నారు. హిందూపురం ప్రెస్ క్లబ్ ను నూతనంగా సుందరీకరించినందుకు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రామాంజనేయులు కార్యదర్శి ప్రశాంత్ లను అభినందిస్తూ సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు రాంప్రసాద్, జాకబ్, గంగప్ప, సూర్య ప్రకాష్, నాగరాజు, అంజప్ప, రాజేష్, శివకుమార్, రమేష్, గిరీష్, ప్రకాష్, నాగేంద్ర, దాసప్ప, విద్యార్థి సంఘం నాయకులు బాబావలి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని... మరింత బలోపేతం చేయాలని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పార్వతి ప్రసాద్, పద్మావతి లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ వద్ద మహిళా సమైక్య ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి అనంతరం ఏఓకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పార్వతి ప్రసాద్, పద్మావతి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పేద కుటుంబాలకు ఎంతో ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని, ఈ పథకాన్ని నీరు గార్చే ప్రక్రియను ప్రభుత్వాలు మానుకోవాలన్నారు. ప్రస్తుతం ఉపాధి హామీ కూలీలకు రోజు కూలి ఏమాత్రం సరిపోవటం లేదని, రోజుకి కనీస కూలి రూ .500 ఇవ్వాలని, ఇన్సూరెన్స్ కల్పించాలని, పనులకు 5 కిలోమీటర్లు దూరం వెళ్ళితే ఆటోచార్జీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూలీలకు సరైన ఉచిత వైద్యం కిట్ ఇవ్వాలని, ప్రతికూలికి జాబు కార్డు అందించాలని డిమాండ్ చేశారు. కూలీల సమస్యలు పరిష్కరించకపోతే ప్రజా సంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గ కార్యదర్శి లక్ష్మీదేవి, దుర్గక్క సాయి, వైష్ణవి ,అనిత చంద్రక్క, శంకరమ్మ, లింగమ్మ ,భారతి, నాగలక్ష్మి, రాజక్క , భార్గవి, తదితరులు పాల్గొన్నారు.




## పొక్సో కేసులో రిమాండ్‌కు..

అనంతపురం, క్రైమ్ మేజర్ న్యూస్: తెలిసి తెలియని వయసులో తప్పులు చేసి కటకటాల పాలైన దుస్థితి, అనంతపురం నగరంలో చోటుచేసుకుంది. అనంతపురం నగరంలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న అబ్బాయి ,రెండో సంవత్సరం చదువుతున్న అమ్మాయి .ఇద్దరికీ ప్రేమ చిగురించి,ఇద్దరూ ఒకటయ్యారు. తెలియని వయసులో ఇద్దరు ఇంటి నుంచి రెండుసార్లు పారిపోయారు. అయినప్పటికీ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు కౌన్సిలింగ్ ఇచ్చి సర్ది చెప్పారు. కొన్ని రోజులు గడిచిన తర్వాత మళ్ళీ అదే తప్పును మళ్ళీ చేశారు, అబ్బాయి ప్రోగ్రాంతో అమ్మాయిని తీసుకొని అబ్బాయి తన తండ్రి కి చెప్పి ఒంగోలుకు వెళ్ళిపోయాడు. అమ్మాయి తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు అమ్మాయి మైనర్, కాబట్టి పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగించారు. ఒంగోలులో ఉన్న ఇద్దరిని తీసుకొని వచ్చి విచారణ చేశారు, అమ్మాయి మై మైనర్ కావడంతో అబ్బాయి పై పోక్సో, కేసు నమోదు చేసి అబ్బాయి కి సహకరించిన అబ్బాయి తండ్రి పైన కూడా కేసు నమోదు చేసి నేడు ,పోక్సో కేసులో రిమాండ్ కు తరలించినట్లు దిశా, మహబూబ్ బాషా సమావేశంలో తెలియజేశారు.

## తల్లికి వందనం పేదల ఇంట ఆనందం..

### కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు...



రామగిరి మేజర్ న్యూస్: తల్లికి వందనం పథకం అమలు కావడంతో పేదల ఇళ్లల్లో ఆనందం వెల్లి విరిసింది అని దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు పేర్కొన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో టిడిపి ప్రభుత్వం చరిత్ర సృష్టించింది అని ఆయన కొనియాడారు. ఆనాడు అన్న ఎన్టీఆర్ కిలో రెండు రూపాయల బియ్యం సంక్షేమ పథకంతో చరిత్ర సృష్టిస్తే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తల్లికి వందనం అనే సంక్షేమ పథకాన్ని అమలు చేసి నారా చంద్రబాబునాయుడు చరిత్ర సృష్టించారు అని ఆయన తెలిపారు. పేదల ఇంట ఆనందాన్ని నింపిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు రాప్తాడు నియోజకవర్గం తల్లులు,విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు తెలిపారు.

## దాతల సహకారంతో అన్నదానం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 87 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు. అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు.పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు ఓబులేసు, సుబ్బయ్య, గంగాధర్,రామచంద్రా రెడ్డి,బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో కూలి మృతి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని కేశవ నగర్ లో బివిఆర్ బిల్డింగ్ వద్ద మంజునాథ్ అనే కూలి (32) బిల్డింగ్ పరదాలు పగలుగొట్టే సమయంలో, దానికుండే ఇనుపకడ్డీ పెద్ద విద్యుత్ లైనుకు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు కేతిరెడ్డి కాలనీకి చెందిన వ్యక్తిగా వన్ టౌన్ పోలీసులు గుర్తించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు. భార్య డెలివరీ కోసం తన పుట్టినిటికి వెళ్ళింది. మృతునికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ప్రస్తుతం ఉన్నారు. వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# 650-2 సర్వే నెంబర్‌లో అక్రమ కట్టడాలను తొలగించాలి

## వారం రోజుల్లో తొలగించకుంటే ప్రత్యక్ష ఉద్యమాలు చేపడతాం

### - సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని 650-2 సర్వే నెంబర్లు అక్రమ కట్టడాలను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని, లేనియెడల వారం రోజుల్లో తొలగించకుంటే ప్రత్యక్ష ఉద్యమాలు చేపడతామని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, ఏఐటీయూసీ కార్మిక సంఘం నాయకులు ఎర్రం శెట్టి రమణ, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో 650-2సర్వే నెంబర్ లో ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రీషన్స్ కార్మికులకు అన్యాయం జరిగింది అని, అర్హులైన కార్మికులకు పట్టాలు ఇవ్వకుండా, అనర్హులైన వారందరికీ పట్టాలు ఇచ్చి, అర్హులైన కార్మికుల్ని రోడ్డున పడేశారు అని మండిపడ్డారు.గత మూడు నెలలుగా ధర్మవరం పట్టణంలో 650-2సర్వే నెంబర్ లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని రెవెన్యూ అధికారులను కోరడం జరిగిందని తెలిపారు. ర్యాలీలు, ధర్నాలు అనేక ఉద్యమాలు చేసిన ఫలిత మే రెవెన్యూ అధికారులు స్పందించి కార్మికుల దగ్గరకు వచ్చి మీ న్యాయమైన డిమాండ్లు నెరవేరుస్తామని తెలపడం జరిగిందన్నారు. 650-2 సర్వే నెంబర్ లో అనర్హులైన వారి పట్టాలను రద్దుచేసి, ఎవరైతే నిజమైన కార్మికులు ఉన్నారో వారికి వెంటనే పట్టాలు మంజూరు చేస్తామని తెలిపారని, మొత్తం 76 నకిలీ పట్టాలను ధర్మవరం ఆర్డీవో రద్దు చేయడం జరిగిందని వారు గుర్తు చేశారు. కావున మున్సిపల్ కమిషనర్ గా తమరు సర్వేలో అక్కడ



నిర్మించిన అక్రమ కట్టడాలను వెంటనే తొలగించి, అన్యాక్రాంతం చేసిన వారిపై 420 కేసులు నమోదు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు. అలాగే కార్మికుల కి ఇళ్ల పట్టాలిచ్చి వారికి న్యాయం జరిగే విదంగా చర్యలు వేగవంతంగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, చేనేత నాయకులు, చెన్నంపల్లి శ్రీనివాసులు, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రీషన్స్ కార్మిక సంఘం అధ్యక్షులు గోవిందరాజు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, తాజుద్దీన్, రామసుబ్బయ్య, రామకృష్ణ, సురేంద్ర, నాగేంద్ర, చిన్న, పీరా, జనార్దన్, మహిళా సమైక్య లీడర్స్ లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగడానికి డబ్బు ఇవ్వలేదని రైలు కిందపడి వ్యక్తి మృతి

### - హిందూపూర్ జిఆర్పి పోలీసులు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : మద్యం తాగడానికి డబ్బు ఇవ్వలేదని ఓ వ్యక్తి రైలు కింద పడి మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా హిందూపూర్ జిఆర్పి రైల్వే పోలీసులు వెంకటరామిరెడ్డి, ఎర్రి స్వామి మాట్లాడుతూ పట్టణంలోని వైయస్సార్ కాలనీకి చెందిన గుండు గోపాల్ (57) తాగుడకు బానిసై అనునిత్యం భార్యను, కోడలు వేధింపుకు గురి చేసేవాడు అని తెలిపారు. కోడలు గర్భవతి కావడంతో పదివేల రూపాయలు అత్తా దాచి పెట్టింది అని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న గుండు గోపాల్ నాకు కచ్చితంగా ఆ పదివేల రూపాయలు కావాలని గొడవ పెట్టుకోవడం జరిగిందన్నారు. చివరికి అత్తా కోడలు మేము ఇవ్వము అన్నమాట చెప్పడంతో, ఆవేశంలో వైయస్సార్ కాలనీ వెనుక వైపు రైల్వే ఫోన్ నెంబర్ 173/28 వద్ద ఉదయం ఓ రైలు కింద పడి మృతి చెందాడు. రైల్వే కీమెన్ ప్రకారం సమాచారం హిందూపురం జిఆర్పి పోలీసులకు సమాచారాన్ని అందించారు. అనంతరం స్థానికుల సహాయంతో మృతి చెందిన వ్యక్తి వివరాలను తెలుసుకొని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. తదుపరి మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు. అనంతరం హిందూపూర్ రైల్వే జి ఆర్ పి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## పండుగ వాతావరణంలో టీడీపీ కమిటీల ఎన్నికలు



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : కోడుమూరు నియోజక వర్గంలో గ్రామ, మండల కమిటీలు పండగ వాతావరణం లా జరిగింది. ఎన్నికలా నిర్వహణ కోసం నియోజకవర్గ టీడీపీ నేతలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి , కేడీసీసీ బ్యాంకు చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి , టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోడుమూరు (నియోజకవర్గ పరిశీలకుడు) కాటప్పగారి రామలింగారెడ్డి , కోడుమూరు మండల, గ్రామ ఎన్నికల కమిటీలా పరిశీలకులు బనగానపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లికార్జున రెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకట రాముడు , నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్టినిల్లు ఆశ్రమం వద్ద పేదలకు అన్నదానం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో పేద ప్రజలకు అన్నదానం చేశారు. ఆదివారం ఆదర్శనగర్ లోని పుట్టినిల్లు ఆశ్రమం వద్ద పేదలకు, చిన్నారులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ ట్రస్ట్ సభ్యులు చైత్ర ఏజెన్సీ యజమాని నాయుడు స్వాతి దంపతుల కుమార్తె చైత్ర పుట్టినరోజును పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. పేదల ఆకలి తీర్చడం ఆనందంగా ఉందన్నారు. మన కుటుంబంలో ఒక మనిషి సంతోషకర పండుగ వాతావరణంలో పేదల ఆకలి తీర్చడం ఆనవాయితీగా ఉంటే ఆ కుటుంబం మరింత సంతోషంగా ఉంటుందన్నారు. వీలున్న ప్రతి ఒక్కరు పేదలకు అన్నదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పతకాల హీనా ఫైజా

### తిరుపతిలో జరిగిన స్కేటింగ్ పోటీలలో రెండు బంగారు పతకాలు సాధించిన చిన్నారి



అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని పాతూరు కు చెందిన హీనా ఫైజా అనే చిన్నారి తిరుపతి వేదికగా నిర్వహించిన జోనల్ స్థాయి పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రెండు బంగారు పతకాలను సాధించింది. ఈ సందర్భంగా గతంలో జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర జాతీయ జోనల్ విభాగాలలో తనకంటూ ప్రత్యేకతను చాటుకున్న ఈ చిన్నారి వరుస విజయాలతో దూసుకెళ్తోంది. ఇందులో భాగంగా నిర్వహించిన పోటీలలో రింక్ వన్ విభాగంలో ఒక బంగారు పతకం, రింక్ 3 భాగంలో మరో బంగారు పతకాన్ని సాధించి సత్తా చాటుకుంది. ఈ సందర్భంగా ఆమెను అత్యంత ప్రతిభావంతురాలుగా తీర్చిదిద్దిన కోచ్ అంజిని ప్రతి ఒక్కరు అభినందించారు. మరిన్ని మెడల్స్ సాధించి అత్యుత్తమంగా రాణించాలని ఆకాంక్షించారు.



## తల్లికి వందనం.. పేదల ఇంట ఆనందం

### ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఫోటోలకు పాలాభిషేకం

బుక్కపట్నం మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండల కేంద్రంలోని తేరు కూడలి నందు టీడీపీ నాయకులు, మహిళలు సీఎం చంద్రబాబు చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకం అమలు చేయడంతో హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబుకు, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ మల్లీ రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షురాలు యశోద రాయుడు, కేశవ, సయ్యద్ బాషా మాజీఎంపీపీ బాలు క్యాంటీన్ రవి తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి..



సింగనమల మేజర్ న్యూస్ : బుక్కరాయసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ం ఒకటవ నాల్గవ సచివాలయం నందు ఉన్న బీసీ మహిళ వెల్ఫేర్ హాస్టల్, ఎస్సీ సోషల్ వెల్ఫేర్ హాస్టల్, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్, మరియు కేజీబీవీ నందు జిల్లా మలేరియా అధికారి డి ఓబులు ఆదేశానుసారం, సిహెచ్ఓ మోహన్ రావు, మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య, సూపర్వైజర్ శ్రీధర్ మూర్తి పర్యవేక్షణలో, మలాథియన్ (డబ్ల్యుడీపీ 25%) వెట్ డ్రై పౌడర్ నీటిలో కలిపి హాస్టల్ గదులలో, క్లాస్ రూముల్లో మరియు టాయిలెట్స్, పిచికారి చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ హిరా నాయక్, రాము నాయక్, కేజీబీవీ ప్రిన్సిపల్ నాగవేణి, హెల్త్ సూపర్వైజర్ జానీ రాజ్, హెల్త్ అసిస్టెంట్ ధనుంజయ, మహిళ ఆరోగ్య కార్యకర్త ఆదినారాయణమ్మ, అంజనమ్మ, ఆశా కార్యకర్తలు ప్రసన్న, సునీత, పాల్గొన్నారు.

## ఎస్వి సినిమా థియేటర్‌కు నోటీసులు

తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి పట్టణంలోని ఎస్ వి సినిమా థియేటర్ యాజమాన్యం నకు దినపత్రికలలో వెలువడిన వార్తలు కు మరియు సుంకన్న అనే ఫిర్యాదుదారుడి ఫిర్యాదుకు తాసిల్దార్ రజాక్ వలి స్పందిస్తూ సోమవారం నోటీసులు అందజేశారు. 20వ తేదీన వార్తా కథనాలపైన సుంకన్న ఫిర్యాదు పై విచారణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. వివరాల్లోకెళ్తే

తాడిపత్రి పట్టణము నకు చెందిన వి. సుంకన్న (కన్నా ) తండ్రి సుంకన్న ఎస్ వి సినిమా థియేటర్కు సినిమాకు వెళ్లిన నేపథ్యంలో థియేటర్లో టికెట్ అధిక ధరలు వసూలు చేసి, నాణ్యతలేని తినుబండారాలు, శీతల పానీయాలు విక్రయిస్తూ, థియేటర్లో అపరిశుభ్రతకల్పారని, మరియు మునిసిపాలిటీ చెందిన స్థలంలో పార్కింగ్ వాహనాలకు డబ్బులు వసూలు చేస్తున్నారని తాసిల్దార్ కి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ప్రజా శక్తి, వార్త, సూర్యా, ఈనాడు దిన పత్రికల యందు సుంకన్న ఫిర్యాదు పై వార్తలు వెలువడ్డాయి. వెలుబడిన వార్తల మేరకు ఎస్. వి సినిమా డియేటర్ యజమాన్యము 20 వ తేదిన విచారణకు హాజరు కావలసినదిగా తాసిల్దార్ రజాక్ వలి ఆదేశించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

అనంతపురం, క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని పాతూరు కి చెందిన బ్రహ్మయ్య ఆచారి విజయ క్లాత్ సెంటర్ లో మెయిన్ రోడ్డు పై వస్తూ ఉండగా అటు నుంచి వెళ్తున్న సోహెల్ అనే వ్యక్తి ఢీకొట్టడంతో బ్రహ్మయ్య ఆచారి కి తీవ్ర గాయాలయ్యాయి స్థానికులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ట్రాఫిక్ సిఐ తెలియజేశారు..

## ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి హామీని అమలు చేస్తున్నారు

### – మీడియా సమావేశంలో కెఎస్ బాహావుద్దీన్ విమర్శ



కదిరి రూరల్ ,మేజర్ న్యూస్ :కదిరి వైసీపీ కి నాయకుడు లేడని, హిందూపురం పార్లమెంట్ అబ్జర్వర్ గా ఉంటున్న ఆ నాయకుడు కదిరికి వస్తూ ఇక్కడ పాత్రికేయుల హాస్యాస్పదంగా ఉందని టిడిపి నాయకులు కెఎస్ బహావుద్దీన్ విమర్శించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నారని తెలిపారు. తల్లికి వందనం పథకం కింద 67 లక్షలు విద్యార్థులకు పథకాన్ని వర్తింప చేశారని తెలియ జేశారు. ఇన్నాళ్లు తల్లికి వందనం అమలు చేయలేదంటూ వైసీపీ నాయకులు విమర్శలు చేశా రని ఇకపై విమర్శలు చేస్తే ప్రజలు కొడతారంటూ ఆయన హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే వృద్ధులకు పింఛన్లు నాలుగు వేలు, మెగా డీఎస్సీ తో పాటు అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ఈనెల 20న అన్నదాత సుఖీభవ పేరుతో రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. అలాగే కదిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ నిరంతరం శ్రమిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ నాయకులు ఇప్పటికైనా విమర్శలు మానాలని హితవు పలికారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేయాలి

### – బదిలీ అయిన అధికారులు వెంటనే వారివారి స్థానాలకు వెళ్లి విధుల్లో చేరాలి

### – జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి

### – యాడికి మండల కేంద్రంలోని టిటిడి కల్యాణ మండపంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి..



యాడికి మేజర్ న్యూస్ :యాడికి మండల కేంద్రంలోని తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీలను స్వీకరించారు.

జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, మల్లికార్జున, రామ్మోహన్, గుంతకల్లు ఆర్డీవో ఏబివిఎన్ శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 461 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బదిలీ అయిన జిల్లా అధికారులు, ఇతర అధికారులు వెంటనే వారి స్థానాలకు వెళ్లి జాయిన్ కావాలన్నారు. సచివాలయ సిబ్బంది బదిలీల గైడ్లెన్స్ కూడా రావడం జరిగిందన్నారు. ఒక జిల్లా అధికారి సొంత జిల్లాలో ఉండకూడదని, వీఆర్వో, జూనియర్ అసిస్టెంట్, గ్రామస్థాయి అధికారి తన సొంత గ్రామంలో ఉండరాదని, సచివాలయ సిబ్బందికి తన సొంత మండలంలో ఉండరాదని ఆదేశాలు వచ్చాయన్నారు. సీనియర్ అసిస్టెంట్లు తమ సొంత మండలాల్లో ఉండరాదని, ఫస్ట్ లెవెల్ గెజిటెడ్ ఆఫీసర్, డిప్యూటీ తహసీల్దార్, గ్రీనింక్ వాడే అధికారులు, గెజిటెడ్ అధికారుల సంతకాలు, సర్టిఫికెట్లు ఇచ్చేవారు తమ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉండరాదని, సెకండ్ లెవెల్ గెజిటెడ్ అధికారులు వారి సొంత రెవెన్యూ డివిజన్లలో ఉండరాదన్నారు. జిల్లా అధికారి వారి సొంత జిల్లాలో ఉండకుండా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, దాని ప్రకారం చేయడం జరిగిందని, ఇందులో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని సరిచేసి పరిష్కరిస్తామన్నారు. బదిలీ అయిన వారు వెంటనే వారి స్థానాలకు వెళ్లి జాయిన్ కావాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎంతో చిత్తశుద్ధి చూపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందన్నారు. ఖచ్చితంగా జిల్లాలో జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఇతర అధికారులు ఎలా పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కారం చేస్తున్నారు అనేది చూస్తున్నారని, ఇప్పటివరకు అధికారులకు అన్ని విధాల శిక్షణ, నిబంధనలు ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు నమూనా ధ్రువీకరణలు (శాంపుల్ వెరిఫికేషన్స్) ఉంటాయన్నారు. యాదృచ్ఛికంగా ఒక మండలాన్ని తీసుకుంటామని, అక్కడ తనిఖీలు చేస్తామన్నారు. గత రెండు మూడు వారాల్లో రెవెన్యూ శాఖలో ధ్రువీకరణలు చేశామని, ఇప్పుడు జిల్లా అధికారుల పరిధిలో పరిశీలనలు ఉంటాయన్నారు. వివిధ శాఖల పరిధిలో తాము తనిఖీలు చేయాలనుకుంటున్నామని, పెన్షన్లకు సంబంధించి సచివాలయ సిబ్బంది ఆలోచించి, విశ్లేషించి సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. జిల్లా అధికారులు ఈ విషయమై అవగాహనతో ఉండాలని, యాదృచ్ఛికంగా ఒక రోజు ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ అర్జీదారులకు ఫోన్ చేసి మాట్లాడడం జరుగుతుందని, పిజిఆర్ఎస్ పోర్టల్ లో మీరు ఇచ్చిన ఎండార్స్మెంట్ ని స్టడీ చేసి మీకు ఫోన్ చేసే ముందు అర్జీదారుడితో మాట్లాడతామని, అధికారులు అర్జీలను శ్రద్ధతో, నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను ఎలా పరిష్కరించాలనే విషయమై క్షేత్రస్థాయి అధికారులకు సరైన అవగాహన ఉండాలన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ రామసుబ్బయ్య, డిపిఓ నాగరాజు నాయుడు, డ్వామా పిడి సలీం భాష, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, హౌసింగ్ పిడి శైలజ, డిఎల్డిఓ విజయలక్ష్మి, సర్వే ఏడి రూప్ల నాయక్, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, డివిఈవో వెంకటరమణనాయక్, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిఆర్డీఏ పిడి శైలజ, డిసిఓ అరుణకుమారి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్ యాదవ్, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా రిజిస్టర్ భార్గవ్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, పాల్గొన్నారు.

# పన్నుల వసూలు మరింత పెంచాలి

### – ఆయా శాఖల వారిగా కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలి – జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి



అనంతపురం, మేజర్ న్యూస్ : జిల్లాలో పన్నుల వసూలు మరింత పెంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వాణిజ్య పనుల శాఖ మరియు ఇతర శాఖల అధికారులతో జిల్లా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కమర్షియల్ శాఖ నుంచి ఎస్.జిఎస్టీ, సి.జిఎస్టీ, ఐ.జిఎస్టీ లాంటి మూడు రకాల పన్నులు వసూలు చేయడం జరుగుతుందని, పన్నుల వసూలు లక్ష్యం చేరుకునేందుకు ఆయా శాఖల వారిగా కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, వాటిని అమలు చేయాలంటే నిధులు అవసరమవుతాయని, ఇందుకోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తి స్థాయిలో పన్నుల వసూలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో 32 వేల మంది వరకు టాక్స్ పేయర్స్ ఉండగా, ఎవరైతే పనులు చెల్లించాల్సి ఉందో వారితో ముక్కు పిండి పన్నులను వసూలు చేయాలన్నారు. ప్రొఫెషనల్ టాక్స్ 50 శాతం ఇంకా రావాల్సి ఉందని, ఇందుకు సంబంధించి ఐఎంఏ, లా అసోసియేషన్, తదితర సంస్థల వారికి లేఖ రాయాలన్నారు. కమర్షియల్ టాక్స్ అధికారులు ఒక వాట్సాప్ గ్రూప్ తయారు చేయాలని, అందులో ఆయా శాఖల అధికారులను చేర్చాలన్నారు. పన్నుల వసూలుకు సంబంధించి నెలవారీగా నివేదిక అందజేయాలన్నారు. టీడీఎస్ గురించి జిల్లా అధికారులకు ఒక శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకొని పన్నుల వసూలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ శేషాద్రి, హౌసింగ్ పీడీ శైలజ, మైన్స్ ఏజి ఆదినారాయణ, పిఆర్ జహీర్ అస్లాం, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ శ్రీనివాస యాదవ్, జిల్లా రిజిస్టర్ భార్గవ్, డిఈవో ప్రసాద్ బాబు, డివిఈవో వెంకటరమణ నాయక్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ మురళీ మనోహర్, సిటీవో కృష్ణారెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.